ప్రజాశక్తి

బుధవారం 16 ఏప్రిల్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

రేషన్‌కు ఈకేవైసి కష్టాలు

జిల్లాలో 91 వేల మంది పెండింగ్ - నెలాఖరు వరకు గడువు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రేషన్ కార్డులో సభ్యులందరికీ ఈకేవైసి పూర్తి చేసే ప్రక్రియ మందగమనంగా సాగుతోంది. కుటుంబ యజమానితో పాటు కార్డులో సభ్యులుగా ఉన్న వారందరికి తప్పని సరిగా చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించడంతో గత నెల రోజులుగా ఈ ప్రక్రియను పౌరఫరాల శాల అధికారులు చేపట్టారు. జిల్లాలో మొత్తం 5.91 లక్షల కార్డులు వీటిల్లో 16.40 లక్షల మంది సభ్యులున్నారు. ఇప్పటి వరకు 15.49 లక్షల మంది వరకు ఈకేవైసి పూర్తయింది. ఇంకా 91 వేల మంది పెండింగ్‌లో ఉన్నారు. వీరికి ఈనెలాఖరు వరకు గడువు ఇచ్చారు. రేషన్ డీలర్ల వద్ద, లేదా ఎమ్‌డియు వాహనాల ఆపరేటర్ వద్ద ఈ-పోస్‌లో కానీ ఈకేవైసిగాని చేయవచ్చునని ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు అధికారులు అన్ని మండలాల అధికారులు అప్రమత్తం చేసింది. పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్‌లు ఈ ప్రక్రియను పర్యవేక్షణ చేస్తున్నారు.

జిల్లాలో ఇప్పటి వరకు రేషన్ తీసుకునే సమయంలో బయోమెట్రిక్ వేసిన ఎక్కువ మందికి ఈకేవైసితో పనిలేకుండా పోయింది. అయితే కార్డుల్లో సభ్యులుగా ఉండి స్థానికంగా ఉండని వారు, వేర్వేరు ప్రాంతాల్లో నివశిస్తూ ఉద్యోగ, వ్యాపారాల్లో నిమగ్నమయ్యే వారు ఈకేవైసి చేసేందుకు రాలేకపోతున్నారని అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా గుంటూరు నగరంతో పాటు ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎక్కువమంది పెండింగ్‌లో ఉన్నారని తెలిసింది. పెదనందిపాడు, కాకుమాను, ప్రత్తిపాడు మండలాల్లో ఇంకా చాలా మంది ఈకేవైసి చేయాల్సి ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ఈకేవైసి పూర్తయిన తరువాత కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభిస్తారని అధికార వర్గాలు తెలిపాయి.

ప్రధానంగా కార్డు దారులల్లో కుటుంబ విభజన ప్రక్రియను కూడా ప్రారంభిస్తారు. అందువల్ల ప్రస్తుత కార్డులో ఉన్న సభ్యులంతా ఈకేవైసి పూర్తి చేస్తేనే వారు సభ్యులుగా కొనసాగుతారని లేదంటే వారిని తొలగించాల్సి వస్తుందని అధికారులు చెబుతున్నారు. వీలైనంత వరకు కార్డు దారులను కలిసి వారి కుటుంబంలో పెండింగ్‌లో ఉన్న వారి చేత ఈకేవైసి చేయించమని రేషన్ డీలర్లను, వాహనదారులను కోరామని జిల్లా సరఫరా అధికారి పి.కోమలి పద్మ ప్రజాశక్తితో తెలిపారు. ఈనెల 30లోగా రేషన్ కార్డులోని సభ్యులంతా ఈకేవైసి పూర్తి చేయాలని లేదంటే ఒకటో తేదీ తరువాత సంబంధిత సభ్యులకు రేషన్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. ఒకటి నుంచి ఐదేళ్ల లోపు వారికి, 80 ఏళ్లు దాటిన వారికి ఈకేవైసి నుంచి మినహాయింపు ఇచ్చామని వెల్లడించారు. ఆరు నుంచి 79 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన వారు ఈకేవైసి చేయాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు. అయితే ఎక్కువ మంది స్థానికంగా ఉండని వారే ఈకేవైసి పూర్తి చేయలేకపోయినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. కొన్ని డెత్ కేసులు, మరికొన్ని ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు కూడా ఉన్నట్టు భావిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 94 శాతం పూర్తయినట్టు వెల్లడించారు.

కార్యాలయం గేటుకు తాళం వేయడంతో బైటాయించిన కార్మికులు, నాయకులు

జీతాలివ్వకుంటే కోర్టుకే

- ఎమ్‌టిఎంసి కార్యాలయం ఎదుట క్లాప్ డ్రైవర్ల ధర్నా
- లోపలికి వెళ్లకుండా తాళం వేడయంతో అక్కడే బైటాయింపు
- ఎట్టకేలకు వినతిపత్రం స్వీకరించిన కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి

ఎమ్‌టిఎంసి (మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ) పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్లకు రెండు నెలలుగా వేతనాలు చెల్లించక పోవడం దారుణమని, అయినా ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి నారా లోకేష్ పట్టించుకోకపోవడం ఏమిటని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. వెంటనే చెల్లించకుంటే కోర్టుకెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. జీతాల కోసం తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్లు, జీతాలు పెంచాలని ఇంజినీరింగ్ విభాగం కార్మికులు మంగళవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్పొరేషన్ కార్యాలయం గేటు

▶ 2లో

కుమార్తెపై లైంగిక దాడి కేసులో అరెస్టు

ప్రజాశక్తి - తెనాలి

కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుణ్ణి తెనాలి రూరల్ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. మండల పరిధిలోని గుడివాడ గ్రామానికి చెందిన వ్యక్తి తన 13 ఏళ్ల కుమార్తెపై సోమవారం తెల్లవారుజామున అత్యాచారానికి పాల్పడగా తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడికోసం పోలీసులు గాలించి కొలకలూరు కాల్వ బ్రిడ్జ్ వద్ద అరెస్టు చేసినట్లు సిఐ ఉమేష్ తెలిపారు.

ఉత్తమ ప్రదర్శనగా నిలిచిన అ-సత్యం నాటికలో సన్నివేశం

ఉత్తమ ప్రదర్శనగా ఉక్కునగర 'అ-సత్యం' నాటిక

- లింగారావుపాలెంలో ముగిసిన ప్రదర్శనలు
- పలు విభాగాల్లో బహుమతులు ప్రదానం

4లో

మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తాం

- రూ.65,912 కోట్లతో నిర్మాణ పనులు
- నెలాఖరుకు 15 వేల మంది కార్మికులు : మంత్రి నారాయణ

5లో

ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

44 వేల ఎకరాలపై రాజధాని రైతుల్లో ఆందోళన

హైకోర్టు సమీపంలో భూములు (ఫైల్)

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని నిర్మాణానికి మరో 44 వేల ఎకరాలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తుండడంతో ఈ ప్రాంత రైతుల్లో ఆందోళన నెలకొంది. రాజధాని గ్రామాల్లో కొంతమంది రైతులు ప్రభుత్వం నిర్ణయంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చి పదేళ్లయినా ఇంతవరకు ఆశించిన లక్ష్యాలు నెరవేరలేదు. ఇంతలో ప్రభుత్వం మరో 44 వేల ఎకరాలనడం తమను అయోమయానికి గురి చేస్తోందని చెబుతున్నారు. రహదారులు, రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక వసతుల కల్పన జరగలేదనే అంశాలను గుర్తు

▶ 2లో

అప్పుడు చెప్పినవి చేసిన తర్వాతే..

2014లో తీసుకున్న 33 వేల ఎకరాల్లో ఏమేమి చేస్తామని ప్రభుత్వం చెప్పిందో వాటన్నింటినీ చేశాకనే మరో 44 వేల ఎకరాలు తీసుకోవాలి. ల్యాండ్ పూలింగ్‌లో భూములిచ్చే రైతులు కూడా ఆలోచించాలి. పదేళ్ల క్రితం రైతులు ఇచ్చిన భూముల పరిస్థితి ఇలా ఉంటే మరి మా సంగతెలా ఉంటుందో ఆలోచించాలి.

మేరిగ నాగేశ్వరరావు (బుజ్జి),అమరావతి దళిత జెఎసి కో-కన్వీనర్, తుళ్లూరు.

అనుమానాలున్నాయి..

ముందుగా రాజధాని అమరావతిపై అనిశ్చితి తొలగాలి. ప్రభుత్వం మారినప్పుడల్లా రాజధానిని మార్చేలా వీలులేకుండా జీవో తేవాలి. చంద్రబాబుపై నమ్మకం ఉన్నా మరో 44 వేల ఎకరాలు తీసుకునే విషయంలో ఆందోళనలున్నాయి. అదనంగా భూములు తీసుకుంటే ముందుగా ఇచ్చిన భూముల అభివృద్ధిపై ప్రభుత్వం పూర్తి దృష్టి పెట్టగలదా అనే సందేహాలున్నాయి. ల్యాండ్ పూలింగ్ లేకుంటే భూసేకరణ తేలికయ్యేది కాదు. ప్రభుత్వం ఎంతో ధనం, సమయం వెచ్చించాల్సి ఉంటుంది. ముందుగా భూము లిచ్చిన రైతులు, కూలీలు, ఇతర వర్గాలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఎంతవరకు అమలు చేస్తుందోనన్న అనుమానాలున్నాయి.

కామినేని గోవిందమ్మ, రాజధాని మహిళా రైతు, తుళ్లూరు.

జనరంజకంగా సాగుతున్న నాటిక పోటీలు

ప్రజాశక్తి - తెనాలి

వైయస్సార్ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 12న ప్రారంభమైన ఆహ్వాన నాటిక పోటీలు జనరంజకంగా సాగుతున్నాయి. స్థానిక రామలింగేశ్వరపేట ఓపెన్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నాటిక పోటీలలో మంగళవారం తాడేపల్లి అరవింద ఆర్ట్స్ వారి 'విడాకులు కావాలి' నాటికను ప్రదర్శించారు. భారతదేశంలో కుటుంబ వ్యవస్థకు ఉన్న గౌరవం, భార్య భర్తల మధ్య ఏర్పడిన చిన్న చిన్న భేదాభిప్రాయాలను పెద్దవి చేసుకుంటూ కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్న వైనానికి ఈ నాటిక అద్దం పట్టింది. పొరపొచ్చాలను సరిచేసుకుంటూ వ్యవహరిస్తే కుటుంబం ఉన్నతంగా ఉంటుందన్న సందేశమే ఇతివృత్తంగా ఇచ్చిపుచ్చుకునే ధోరణితో భార్యాభర్తలు నాటిక సాగింది. వల్లూరి శివప్రసాద్ రచనకు గంగోత్రి సాయి దర్శకత్వం వహించారు. రెండో ప్రదర్శనగా ఉషోదయ కళానికేతన్ కాట్రపాడు వారు ప్రదర్శించిన 'కిడ్నాప్' నాటిక సమాజంలో స్వార్థ జీవితానికి ప్రతిబింబంగా నిలిచింది. ఉద్యోగాలు, వ్యాపారాలు అంటూ స్వార్థపూరిత ధోరణిలో తల్లిదండ్రులను సైతం పిల్లలు దూరంగా ఉంచుతున్న వైఖరి, ఎన్ని పుస్తకాలు చదివినా రాని జ్ఞానం కేవలం తల్లిదండ్రుల మార్గదర్శకాలతో వస్తుందన్న సందేశంతో ముగుస్తుంది. చెరుకూరి సాంబశివరావు స్వీయ రచన, దర్శకత్వంలో నాటికను ప్రదర్శించారు.

విడాకులు కావాలి నాటికలో సన్నివేశం

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జీతాలివ్వకుంటే కోర్టుకే

(మొదటి పేజీ తరువాయి)

ఎదుట ధర్నా చేపట్టారు. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న వారు సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. వైసిపి ప్రభుత్వం ప్రవేశపెటిన క్లాప్ ఆటోలను రద్దు చేయాలనే ఆలోచనలో కూడా ప్రభుత్వం ఉందని విమర్శించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కాకుండా మున్సిపల్ అధికారులే ఈ వాహనాలను నిర్వహించాలని, ఆదాయం కూడా పెరుగుతుందని చెప్పారు. 16 నెలలుగా చెల్లించాల్సిన ఇఎస్ఐ, పిఎఫ్ ఆటో డ్రైవర్ల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల ద్వారా డ్రైవర్లకు జీతాలను కార్పొరేషన్ అధికారులు ఇప్పించాలని కోరారు. కనీస వేతనం రూ.24,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్లు ఒకేరకంగా వేతనాలు ఇవ్వడంలేదని, సమస్యను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో పనిచేసే ఎలక్ట్రికల్ కార్మికుల జీతాలను జీవో 36 ప్రకారం ఇవ్వాన్నారు. గతంలో సమ్మె సందర్భంగా ప్రభుత్వ వేసిన 9 మంది కమిటీ తప్పులు తడకగా ఉందని, అప్కాస్‌ను రద్దు చేసి జీతాలను కాంట్రాక్టర్లు ఇవ్వడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, 62 ఏళ్ల వరకు ఉద్యోగాన్ని కొనసాగించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కార్పొరేషన్ కార్యాలయం కి తాళాలు వేసిన అధికారులు..

కమిషనర్ ఎస్.ఆలీమ్‌బాషాకు వినతిపత్రం ఇవ్వడానికి కార్మికులు, నాయకులు కార్యాలయం లోపలికి వెళ్తుండగా సిబ్బంది అడ్డుకుని గేటుకు తాళం వేశారు. దీంతో వారు గేటు ఎదుటే బైఠాయించారు. కొద్దిసేపటికి వారిని కమిషనర్ పిలిపించడంతో లోపలికెళ్లి వినతిపత్రం ఇచ్చారు. వీలైనంత త్వరగా జీతాలిప్పించకుంటే లేబర్ కోర్టుకెళ్తామని, వేతనాలివ్వని కాంట్రాక్టర్‌కు నోటీసు ఇవ్వాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్.ఎస్.చెంగయ్య, వివి జవహర్‌లాల్, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ, క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు ఎం.రవి, డి.శివ, ఆర్.కృష్ణ, కె.నాగరాజు, జె.యోహాన్, కె.రాకేష్, జె.శ్రీకాంత్, పి.అహ్మద్‌ఖాన్, మున్సిపల్ యూనియన్ నాయకులు కె.శ్రీనివాసరావు, టివిఎస్ గోపి, ఎం.శ్రీనివాసరావు, కె.దుర్గారావు పాల్గొన్నారు.

44 వేల ఎకరాలపై రాజధాని రైతుల్లో ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తమ భూములను కూడా ల్యాండ్ పూలింగ్‌లో తీసుకోవాలని 2015లో పెదపరిమి రైతులు కోరగా 'ముందు 29 గ్రామాల రైతుల నుంచి తీసుకున్న భూములను అభివృద్ధి చేస్తాం.. వేరే గ్రామాల నుంచి అదనంగా భూములు తీసుకునేది లేదు..' అని మంత్రి నారాయణ చెప్పారు. కానీ ప్రస్తుతం చూస్తే పరిస్థితి వేరేలా ఉంది.

ప్రభుత్వం మారితే రైతుల పరిస్థితి ఏమిటి?

జాన్ ఫీరు, రాజధాని రైతు, అనంతవరం.

ల్యాండ్ పూలింగ్‌లో కొంతమంది రైతులు భూములు ఇవ్వలేదు. అలాంటి భూముల్లో సిఆర్‌డిఎ అధికారులు భూమిలిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చారు. ఈ సమస్య ఏళ్లుగా పరిష్కారం కావడం లేదు. ముందు ఇచ్చిన 33 వేల ఎకరాల్లో పదేళ్లలో జరిగిన అభివృద్ధి అంతంత మాత్రమే. రేపు వేరే ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుల పరిస్థితి ఏమిటి?

బ్రిడ్జి నిర్మాణంపై ఎమ్మెల్యేల సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక శంకర్‌విలాస్ ఆర్‌ఓబి నిర్మాణంపై ఆర్అండ్‌బి అధికారులతో స్థానిక ఎమ్మెల్యేలు మంగళవారం సమావేశం అయ్యారు. బ్రిడ్జి నిర్మాణం ప్రారంభం ముందు తీసుకోవాల్సిన చర్యలపై వారు అధికారులతో చర్చించారు. నిర్మాణ సమయంలో మునిసిపల్, ఆర్అండ్‌బి, రైల్వే అధికారులతో వివిధ అంశాలపై చర్చించి ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో బ్రిడ్జి నిర్మాణంపై నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం అధికారులతో చర్చించారు. బిఎస్ఎన్ఎల్, విద్యుత్ శాఖ అధికారులు తమ కేబుల్స్‌ను తొలగించడం,. ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై మాట్లాడారు. రెండు శాఖల అధికారులు తగిన ప్రణాళికతో రావాలని కమిషనర్ కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - వినుకొండ : యుటిఎఫ్ వినుకొండ శాఖ కార్యవర్గ సమావేశం మంగళవారం బి.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ డి.వి.లింగయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులను చేర్పుటకు కృషి చేయాలని కోరారు. 12వ పీఆర్సీ కమిషను వెంటనే ప్రకటించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు విడుదలకు రోడ్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కోశాధికారి ఎం. రవిబాబు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఆర్.అజయ్‌కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ జిలాని, ఎం.విజయభాస్కర్, గౌరవ అధ్యక్షులు బి. రాము నాయక్, సహ అధ్యక్షులు కె. శ్రీనివాసరావు ప్రధానకార్యదర్శి డి.మస్తాన్, ట్రెజరర్ బి.ప్రకాశరావు పాల్గొన్నారు.

అరవిందబాబు ప్రధాన పాత్రగా 'ఎమ్మెల్యే' చిత్రీకరణ

ఎమ్మెల్యే అరవిందబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపున్న సినీ దర్శకుడు దిలీప్ రాజా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రధాన పాత్రలో 'ఎమ్మెల్యే' అనే పేరుతో అనుపమా ఆర్ట్స్ బ్యానర్ పై త్వరలో చిత్రీకరణ ప్రారంభించనున్నట్లు సినీ దర్శకులు, మా-ఏపి' వ్యవస్థాపకులు దిలీప్ రాజా ప్రకటించారు. మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు దిలీప్‌రాజా మాట్లాడుతూ ఎమ్మెల్యే సినిమాను తన అసిస్టెంట్ డైరెక్టర్లు నరేష్, మణివరణ్ సారథ్యంలో చిత్రీకరిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలి, అతని పని తీరు తదితర అంశాలను జోడిస్తూ పూర్తిస్థాయి కమర్షియల్ చిత్రంగా ప్రేక్షకులకు అందిస్తామని చెప్పారు. ఎమ్మెల్యేగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు నటించే పాత్రకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. కార్యక్రమంలో దర్శకులు నరేష్ దోనే, మణివరన్ పాల్గొన్నారు.

భువనచంద్ర టౌన్ హాల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్‌లోని భువనచంద్ర టౌన్ హాలు నూతన కమిటీ ప్రమాణస్వీకారం మంగళవారం జరిగింది. సభ్యులతో ఆర్డీఓ కె.మధులత ప్రమాణ స్వీకారం చేయించారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, వైస్ ప్రెసిడెంట్‌గా జవ్వాజి వెంకట్రావు, సెక్రటరీగా గుత్తా అంకమ్మ చౌదరి ఇతర కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, వి.రవీంద్ర పాల్గొన్నారు.



నూతన కమిటీతో ఎమ్మెల్యే అరవిందబాబు

కబ్జా కోరల నుండి పంట కాల్వలు, వాగులు, కుంటలను కాపాడాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : కబ్జా కోరల నుండి పంట కాల్వలు,వాగులు, కుంటలను కాపాడాలని కోరుతూ మంగళవారం దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం (పిడిఎం) నాయకులు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు విన్నవించారు. నాయకులు జి.రామకృష్ణ మాట్లాడుతూ పట్టణంలోని కత్వా చెరువు, ఆవుల సత్రం, స్టేడియం ప్రక్కనున్న వాగు భూములు కబ్జా కోరల్లో చిక్కుకున్నాయన్నారు. పట్టణంలోని మురికి నీరంతా 60 ఎకరాలలో ఉన్న కత్వా చెరువుకు చేరి క్రిందకు వెళు తుందన్నారు. చెరువు కొంత భాగం ఆక్రమణపై మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్ ఆదేశించినా చర్యలు తీసుకోలేదన్నారు. కార్యక్రమంలో పిడిఎం జిల్లా అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి, వై.వెంకటేశ్వరరావు, ఎన్.రామారావు, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటనాయక్, వసంతరావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని వేజండ్లలో సోమవారం రాత్రి అగ్ని ప్రమాదం వాటిల్లి కవిలా ఆంజియ ఇల్లు పూర్తిగా దగ్ధమవగా బాధితులకు టిడిపి నాయకులు, రెవెన్యూ అధికారులు మంగళవారం సాయం అందించారు. వర్షం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోగా కొవ్వొత్తి వెలిగించారు. దాని మంట వస్త్రాలకు, ఆపై ఇంటికి అంటుకుని ఇల్లు దగ్ధమైంది. బాధితులను అధికారులు, నాయకులు పరామర్శించి సాయం అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.శ్రీనివాస్ శర్మ, టిడిపినాయకులు ఎ.లక్ష్మీనారాయణ, జి.రవీంద్ర వి.సుధాకర్, డి.రాజేష్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

పట్టపగలే చోరీ

ప్రజాశక్తి - నకరికల్లు : స్థానిక లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థానం ప్రక్కనగల ఇంటిలో పట్టపగలే చోరీ జరిగింది. ఎస్సై సురేష్ వివరాల ప్రకారం.. నకరికల్లుకు చెందిన షేక్ అబ్దుల్ బి అండర్ పాస్ బ్రిడ్జి వద్ద చిల్లర కొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. గత సోమవారం మధ్యాహ్నం సమయంలో ఇంటికి వెళ్లి చూడగా ఇంట్లో ఉండాల్సిన రూ.1.30 లక్షలు, గ్యాస్ సిలిండర్లు చోరీ అయినట్లు గుర్తించారు. బ్యాంకులో కుదవపెట్టిన బంగారం విడిపించడానికి నగదు ఇంట్లో ఉంచామని, దాన్ని దొంగిలించారని పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

తక్కువ రుసుముతో వృద్ధాలయ సేవలు

ప్రజాశక్తి-గుంటూరు

అన్ని సౌకర్యాలతో కూడిన వృద్ధాలయంలో నెలకు రూ.2వేలు ఖర్చుతో ప్రవేశాలు కల్పిస్తు న్నట్లు ముువ్వా చిన బాపిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ వ్యవ స్థాపకులు ఎం.వి.రామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాడికొండ మండలం, పెదపరిమి గ్రామంలో తమ తండ్రి జ్ఞాపకార్థం స్థాపించిన వృద్ధా లయం స్థాపించామన్నారు. అన్ని అధునాతన వస తులు, మౌలిక సౌకర్యాలతో కూడిన వృద్ధాలయంలో 36 మందికి ప్రత్యేక గదులతో, డార్మెటరీ ద్వారా మరొక 30 మందికి అవకాశం అవకాశం కల్పిస్తు న్నట్లు చెప్పారు. 60 ఏళ్ల దాటి తమ పనులు తాము చేసుకోగల వృద్ధులకు వసతి, భోజన సదు పాయాలతో పాటు 24 గంటలు ఆరోగ్య సేవలకు ఒక నర్స్‌ను కూడా అందుబాటులో ఉంచామన్నారు. మగవారికి ఆడవారికి విడివిడిగా ప్రత్యేక సిబ్బం దితో సేవలందిస్తున్నామన్నారు. వినోదం కోసం టీవీలు, ఇండోర్ గేమ్స్, యోగ, ప్రత్యేక గ్రంథాల యం అందుబాటులో ఉన్నాయన్నారు. న్యూట్రీష నలిస్టు పర్యవేక్షణలో ఉదయం రుచి, సుచి గల అల్పాహారం, మధ్యాహ్నం టి స్నాక్స్, రెండు పూటలా భోజనం అందిస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు ప్రవే శాలకు ట్రస్ట్ ప్రతినిధి మున్నంగి శ్రీనివాసరెడ్డి ఫోన్ నెంబర్ 9959589452కు సంప్రదించాలని మేనేజింగ్ ట్రష్టి రామిరెడ్డి తెలియజేశారు.

వికలాంగులను ప్రోత్సహిస్తాం

ఉపకరణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహిస్తే వారు వివిధ రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం పాఠశాల విద్యాశాఖ - సమగ్ర శిక్షా - గుంటూరు జిల్లా వారి ఆధ్వర్యంలో బ్రాడిపేట శాంతినికేతన్ పాఠశాలలో "ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ వివిధ పాఠశాలల్లో ఉండే విద్యార్థులకు శిబిరాలు ఏర్పాటు చేసి పాఠశాలల్లో చదివే విద్యార్థులనే కాక, బయట ఉండే వారిని గుర్తించి వారికి ఈ రోజు వివిధ పరికరాలను పంపిణి చేయటాన్ని ఆయన నిర్వహాకులను అభినందించారు. వికలాంగులు వివిధ రంగాల్లో సత్తా చాటుతూ, సమాజానికి స్పూర్తిగా నిలబడుతున్నారు. భవిత కేంద్రాలు, గహ ఆధారిత విద్య, ఫిజియో తెరపి వంటి సేవలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ పాఠశాలల్లో చదివే విభిన్న ప్రతిభావంతులకు ఎ అవసరం వచ్చిన తనని సంప్రదించాలని, ఎల్లవేళలా తాను అందుబాటులో ఉండి, అండగా నిలబడతానని మాధవి హామినిచ్చారు. ప్రధానంగా బ్యాటరీతో పనిచేసే మోటరైజ్డ్ ట్రై సైకిల్ విత్ బాక్స్ - 11, ట్రై సైకిళ్ళు -8, వీల్ ఛైరులు- 32, వినికిడి యంత్రాలు -43,టిఎల్ఎం కిట్స్ -66, రోలేటర్స్ - 14, బ్రెయిలీ కిట్స్ - 21, విజువల్ ఇంపేయిర్మేంట్ కిట్-1, వీల్ ఛైర్స్ - 62 పంపిణి చేశారు. డి .ఈ.ఓ రేణుక, ఈరంటి వర ప్రసాద్, షేక్ హుసేన్,రఘు మాస్టర్,దామంచర్ల శ్రీనివాస్, కట్టా కాళిదాసు, యం.ఈ .ఓ వెంకట రమణయ్య , సమగ్ర శిక్ష శ్రీనివాస్ రావు, నాగేంద్రమ్మ, సి.యం.ఓ అనిల్, గడ్డం శ్రీనివాస్,కొత్త కోటి ప్రసాద్, మంగా కోటి, ఆళ్ళ హరి, మొవ్వా వేణు, నంది సరస్వతి, లంకా మాధవి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రవ్యాప్త అగ్ని ప్రమాద వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మంగళగిరి పట్టణంలో వివిధ ప్రాంతాలలో మంగళగిరి ఫైర్ స్టేషన్ అధికారులు, సిబ్బంది అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. మంగళగిరి పట్టణంలోని కొత్త బస్టాండ్ ఫైర్ సేఫ్టీ వినూత్న ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా మంగళగిరి ఫైర్ స్టేషన్ సిఐ వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని వాటిని నివారించేందుకు పలు సూచనలను తెలియజేశారు. గ్యాస్, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్స్, తదితర ప్రాంతాల్లో అగ్ని ప్రమాదం గుర్తించిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి 101 కు ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

IN THE HONOURBLE COURT OF THE JUNIOR CIVIL JUDGE, NARASANNAPETA
O.S. NO. 11/2023.

Between:-
Canara Bank, (the then Syndicate Bank) Narasannapeta, Represented by its branch Manager, Narasannapeta town, Narasannapeta post & mandal, Srikakulam district
.....Plaintiff.

And:-
1. Ippili Pallavi,
2. Rondla Ramakrishna Reddy,
......Defendants

NOTICE

Rondla Ramakrishna Reddy, S/o Rondla Srinivasa Reddy, R/o D. No. 2-58, Uppalapadu village, Guntur-532613.
..........defendant No. 2.

Whereas plaintiff bank has instituted the above suit/application filed against you for recovery of your loan amount. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed, and able to answer all questions relating to the suit, or who shall be accompanied by some person able to answer all such questions on the **30-4-2025 at 10-30 a.m.,** failing which the suit/application will be disposed of ex-party.

IPPILI TATA
ADVOCATE FOR PLAINTIFF,
NARASANNAPETA.

పుష్‌కాట్‌లు అందజేస్తున్న డిపిఒ, ఇతర అధికారులు, సర్పంచ్

క్లాప్ మిత్రలకు పుష్‌కాట్స్ అందచేత

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు రూర ల్ మండలంలోని వెంగళా యపాలెం గ్రామపంచా యతీలో పంచాయతీ క్లాప్ మిత్రలకు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ కోసం మంగళవారం పుష్‌కాట్స్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బివిఎన్ సాయికుమార్, డివిజినల్ పంచాయతీ అధికారి కె.శ్రీనివాసరావు ముఖ్య అతిథిలుగా పాల్గొని 6గురు క్లాప్ మిత్రలకు పుష్‌కాట్‌లు అందచేశారు. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ గ్రామాన్ని ప్రరిశుభ్రంగా ఉంచుకోవటానికి కార్మికులు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలని, ప్రజలు కూడా పంచాయతీకి సహకరించాలని కోరారు.కార్యక్రమములో గుంటూరు రూరల్ మండలం విస్తరణాధికారి కె.శ్రీనివాసరావు, వెంగళాయపాలెం పంచాయతీ సర్పంచ్ నల్లపాటి లలిత కుమారి, పంచాయతీ కార్యదర్శి వాలిచర్ల రవి, గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం డివిజినల్ పంచాయతీ అధికారి, విస్తరణాధికారి కలిసి గ్రామంలోని సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీచేసి తగు సూచనలు పంచాయతీ కార్యదర్శికి చేశారు.

ఎక్స్‌పోజర్ సందర్శనకు తాడేపల్లి విద్యార్థులు

ప్రజాశక్తి- తాడేపల్లి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సెకండరీ స్కూల్ స్టూడెంట్స్ ఎక్స్‌పోజర్ విజిట్ కొరకు తాడేపల్లి పట్టణం నుండి ఎంఎంయుపి ఉర్దూ స్కూలు నులకపేట విద్యార్థులు ఎన్ దీక్షిత, పి దీపిక, ఎస్‌కె మాజీదా ఎంపికయ్యారని ఎంఇఒ1 మరియు డివైఇఒ శాంతకుమారి, ఎంఇఒ డి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎం ఈఓలు విద్యార్థులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ షాజీర్‌ను, ఉపాధ్యాయులను అభినందించారు. పర్యటనలో భాగంగా విద్యార్థులు తిరుపతి ఎస్‌వి జువాలాజికల్ పార్కు, చెన్నై సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్, దిండి నేషనల్ పార్కు సందర్శిస్తారని తెలిపారు.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
యం.వి.ఓ.పి.నెం.158/2021

బిట్వీన్:
చల్లా చిన్న రామాంజినేయులు ..పిటీషనరు
మరియు
పేరేచెర్ల సాంబ శివ రావు ఏపి.యస్.రావు వగైరాలు
...రెస్పాండెంట్లు

టు,
ఆర్-3: కొనుదుల సుబ్బారెడ్డి, తండ్రి.అంకాల్ రెడ్డి, నివాస డోర్ నెం.69-4-126, రెడ్లబజారు, సంగడిగుంట, గుంటూరు సిటీ & జిల్లా. (ఎ.పి.యస్.ఆర్.టి.సి.బస్సు ఓనరు, నెం.AP07TG5296)

పై నెంబరు యం.వి.ఓ.పి.లోని పిటీషనర్ యాక్సిడెంటుకు నష్టపరిహారం కొరుచూ దాఖలు చేసిన పిటీషనులో 3వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:06-05-2025 కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:06-05-2025

వై.ఋషికేష్ రెడ్డి,
పిటీషనర్ తరపు అద్వకేట్, గుంటూరు.

IN THE COURT OF THE HON□BLE III ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 873/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it s Chief Manager. ...Plaintiff
And
Tummakommala Suresh .. Defendant
To
Tummakommala Suresh, S/o.Raja Sekhar, R/o.# 18-42-04, Vadderajuvari Street, 3rd Line, A.T.Agraharam, Guntur

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:01-05-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:01-05-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అద్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దస్తావేజులు పోయినవి

నా అల్లుడు గారైన బూచి ఓబుల్‌రెడ్డి, తండ్రి : రామచంద్రారెడ్డి అను వారి తాలూకు స్థిరాస్తికి సంబంధించిన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం స.రి.వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన నెం. 4685/2013 రు గల ఒరిజినల్ దస్తావేజును ఈ నెల 11వ తేదీన మానుకొండవారిపాలెం గ్రామంలోని నా ఇంటి నుండి చిలకలూరిపేటలోని స.రి. వారి కార్యాలయంనకు ఈసీ తీయించు నిమిత్తం వెళ్తుండగా మార్గమధ్యలో పోయినది. కావున దస్తావేజు దొరికిన వారు అందించగలరని మనవి.

ఇట్లు
కల్లి వెంకటేశ్వరరెడ్డి, తండ్రి : రామారెడ్డి,
మానుకొండవారిపాలెం గ్రామం,
చిలకలూరిపేట మండలం, పల్నాడుజిల్లా.
సెల్ నెం : 8309883342.

డాక్యుమెంట్స్ పోయినవి

మేడ. వెంకటేశ్వరరావు, తండ్రి : ధర్మయ్య, ఫ్లాట్ నెం: 404, ఆర్.ఆర్.రఘురామ టవర్స్, 7/7 శ్రీనగర్, గుంటూరు, గుంటూరు జిల్లా .

నా తండ్రి గారి పేరున మంగళగిరి సబ్ డి.దస్తావేజు నెంబర్: 526/1969 లోని 33-C సర్వే నెంబర్ లో రిజిస్టర్ కాబడిన 1.01 1/2 సెంట్లు స్థలానికి సంబంధించినటువంటి ఒరిజినల్ డాక్యుమెంట్ కాళీ గార్డెన్ ఆశ్రమం నుండి పెదకాకానికి బైక్‌పై వస్తుండగా ది.13-4-2025న మార్గమధ్యములో పోయినది. తిరిగి ఎంత వెతికిన దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది నెంబర్ కు తెలియజేయగలరు.

మేడ వెంకటేశ్వరరావు, తండ్రి : ధర్మయ్య
సెల్ నెం: 7386648962.

నోటీసు
మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.P. 20/2024

బిట్వీన్:
Emani Haribabu .... పిటీషనర్
ఎదిరి
Pallangi Nikesh Teja and others
.... రెస్పాండెంట్స్

To,
R2 : Pedapati Vidya Sagar, D.No. 1-4-136, B.H.P.V. Post, Akkireddy Palem, Visakhapatnam.
R6 : Kona Nooki Naidu, R/o Butchaiah Peta, Kothapalli Village, Kasimkota, Anakapalli.
R7 : Ane Hari Babu, C/o Sarisa Ramesh @ Naresh, H.No. 8-10-19, Mallaveedhi, Anakapalli.
R13 : K.HariBabu, C/o Sarisa Ramesh @ Naresh, H.No. 8-10-19, Mallaveedhi, Anakapalli.
R14 : S.Varalakshmi, Plot No. 53, J.N. Pharma City, Parawada, Visakhapatnam.
R16 : Satyanarayana, R/o Nagulapalli, Munagapaka, Anakapalli.
R17 : G.Lakshman, R/o Bayyavaram, Masque Road, Kasimkota, Anakapalli.

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనరు ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 22-4-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 22-4-2025

కె.శ్రీనివాసరావు,
పిటీషనరు తరపు అద్వకేట్,
మంగళగిరి.
సెల్ : 9701892089

మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.385/2023

బిట్వీన్:
వెలగపూడి షేక్ అబ్దుల్ రవూఫ్ .... వాది
మరియు
పుల్లాపంతుల సోమేశ్వర రావు వగైరాలు
....ప్రతివాదులు

టు,
1వ ప్రతివాది: పుల్లాపంతుల సోమేశ్వర రావు, తండ్రి.రామకృష్ణా రావు, నివాస. డోర్ నెం.1-3-32, రైల్వే స్టేషన్ దగ్గర, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా.
2వ ప్రతివాది: పుల్లాపంతుల వెంకట రమణ మూర్తి, తండ్రి.రామ కృష్ణారావు, నివాసం.ఫ్లాటు నెం.1-బి, డోర్ నెం.5-72-57, రాగసుధా అపార్ట్‌మెంట్స్, పండరీపురం, గుంటూరు.

పై నెంబరు దావాలో 1&3 ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:01-05-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:01-05-2025

వాసం సూరి బాబు,
వాది తరపు అద్వకేట్, గుంటూరు.
సెల్ నెం.9441368092.

ప్రకటన

నా క్లయింటు షేక్ కరీమ్‌ఖాన్, S/o.ఆదాంఖాన్, R/o డోర్ నెం.24-24-77, 13వ లైను, నల్లల చెరువు, గుంటూరుసిటీ, గుంటూరుజిల్లా వారి సంజాయిషీ మేరకు తెలియజేయునది ఏమనగా...

ఈ దిగువ షెడ్యూల్ ఆస్తికి సంబంధించిన యాజమాన్య బదిలీ రిజిష్టర్డు గిఫ్ట్ డీడ్ నెంబరు 8739/2017, తేది: 4-10-2017, Registered at SRO, గుంటూరు గా షేక్ రహమతున్నీసా బేగం W/o అబ్దుల్ సలాం గారి ఆస్థియై ఉన్నది.

షెడ్యూల్ : గుంటూరుజిల్లా, గుంటూరు సబ్ డి॥ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన గుంటూరుసిటీ, సంగడిగుంట, లాంచెస్టర్ రోడ్డు, మోతిలాల్ హరి ప్రసాద్ అండ్ కంపెనీకి సమీపమున మున్సిపల్ పాత వార్డు నెం.14రు, బ్లాక్ నెం. 6 రు, టౌన్ సర్వే నెం. 478రుకు మింజుమలె చ.గ. 128-8/9లుగా గల స్థలములో మునిసిపల్ డోరు నెం. 19-6-45రు, ప్రస్తుత డోర్ నెం. 19-4-45రు, పాత అసిస్‌మెంట్ నెం. 26276రు, క్రొత్త అసిస్‌మెంటు నెం. 89741రు, నాకు హక్కు కలిగి యీ రోజున మీకు నేను విక్రయ ఖరారు పడిన చ.గ. 128-8/9 స్థిరాస్తికి గ్రౌండ్ ఫ్లోర్ యం.టి.సి., ఆర్‌సిసి ఫస్ట్‌ఫ్లోర్ ఆర్‌సిసి డాబా ఇయల్లు స్థలమునకు హద్దులు :-
తూర్పు :షేక్ జిలానిగారి డాబాగోడ హద్దు అ.40-0 లు,
దక్షిణం : మునిసిపల్ కార్పొరేషన్ వారి లాంచెస్టర్ రోడ్డు హద్దు అ. 28-0 లు
పడమర : షేక్ చిన్న జాన్ సాహెబ్ గారి ఆస్తి యీ ఆస్తికి చెందిన డాబా గోడ హద్దు అ. 40-0 లు
ఉత్తరం : షేక్ ఆదాం షఫి, పరసా జోగయ్య గారల ఆస్తి హద్దు. యీ ఆస్తికి చెందిన ప్రహరీగోడ హద్దు. అ 30-0లు.

ఎగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి 8934/1995, 2949/1978, 188/1974లు లింక్ డాక్యుమెంట్స్‌గా ఉన్నవి. Reg. Document No. 188/1974 ఒరిజినల్ డాక్యుమెంట్స్ జిరాక్స్ తీసుకొనుటకు వెళు చుండగా ప్రయాణంలో జారిపోయినవి. ఎవరికైనా 188/1974 డాక్యుమెంట్ దొరికిన యెడల ఈ దిగువ సంతకం దారుడి అడ్రస్కుఉ అందజేయగలరు.

ఎగువ షెడ్యూల్ దాఖలా ఆస్తులకు రిజిష్టర్డు గిఫ్ట్ డీడ్ నెం. 8739/2017లోని సభ్యురాలు మాత్రమే కాకుండా ఆస్తులకు ఇంకెవరికైనా హక్కుదారులుగానీ, వారసులుగానీ ఉన్న యెడల ఈ దిగువ సంతకం దారుడి అడ్రస్‌కి తెలియజేయగలరు.

ఎగువ షెడ్యూల్ ఆస్తుల మీద నా క్లయింటు అయిన షేక్ కరీమ్‌ఖాన్ S/o ఆదాం ఖాన్, షేక్ రహమతున్నిసా బేగం W/o అబ్దుల్ సలాం వారి వద్ద కొని PIRAMAL CAPITAL AND HOUSING FINANCE LIMITED (PCHFL) నందు రుణం (Loan) పొందుచున్నారు. కావున సదరు ఆస్తిపై ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల 7 (ఏడు) దినములలోగా ఈ దిగువ సంతకం దారుడి అడ్రస్‌కి లిఖిత పూర్వకంగా తెలియజేయగలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అబ్యంతరాలు లేవని భావించి లోన్ పొందుట జరుగును. గడువు తీరిన తర్వాత ఏ విధమైన క్లయిమ్‌లు, అభ్యంతరాలు నా క్లయింటు లేదా రుణదాతను ఏ విధమైన స్థిరపరచజాలవని యావన్మందికి తెలియజేయు చున్నాము.

నాగ వీరాంజనేయులు కోట,
న్యాయవాది,
గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు,
పల్నాడురోడ్డు, నరసరావుపేట, పల్నాడుజిల్లా.
సెల్ నెం.:9492988811.

పంటలు అమ్మటానికి వీధుల వెంట..

- పొలాల నుండి ఊరూరా తిరుగుతున్న రైతులు
- వ్యాపారులకు అమ్మితే నష్టాలొస్తున్నాయని ఆవేదన
- మద్దతు ధర, రైతు బజార్ల ఏర్పాటు కోసం నిరీక్షణ

ఒకప్పుడు పొలం వద్దే పంటను అమ్ముకున్న రైతులు ఇప్పుడు ఊళ్లు పట్టుకు తిరుగుతున్నారు. అప్పట్లో ఒకటి రెండు పంటలకు పరిమితమైన వీధి విక్రయాలు క్రమంగా ఇతర పంటలకూ విస్తరించాయి. గతంలోనూ కొంతమంది రైతులు ఇతర గ్రామాలకు వెళ్లి గెనిసగెడ్డలు, వేరుశనగ, టమోటా ఇతర పంట ఉత్పత్తులను నేరుగా అమ్ముకునే పద్ధతి ఉన్నా ఈ కాలంలో మరింతగా పెరిగింది. బత్తాయిలు, జామకాయలు, పుచ్చకాయలు, డ్రాగన్ ఫ్రూట్, మొక్కజొన్నలను ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో తెచ్చి అమ్ముకుంటున్నారు. ఇన్ని తిప్పలూ ఎందుకంటే వ్యాపారులకు అమ్ముకుంటే నష్టాలు వస్తాయనే భయంతోనని చెబుతున్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

పంటను మార్కెట్లో అమ్ముకుని డబ్బుతో ఇంటికెళ్లాల్సిన రైతు వీధి వీధికీ వెళ్లి తన పంటను వీధి విక్రేతలాగా అమ్ముకోవాల్సిన దుస్థితి వచ్చింది. బహిరంగ మార్కెట్లో ధరల్లేకపోవటంతో జిల్లాలు దాటి ఊరూరా తిరగాల్సిన దైన్యం నెలకొంది. మాచర్ల పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముతున్న వారిని విలేకర్లు ప్రశ్నించగా తాము రైతులమని చెబుతూ తమ గోడును వెల్లబోసుకున్నారు.

ప్రకాశం జిల్లా అద్దంకి సమీపంలోని బల్లెకురవ మండలం వల్లాపల్లి గ్రామానికి చెందిన చిన్నకారురైతు సోరల యోహాన్ తాను పండించిన చిలకడదుంప (గెనిసగెడ్డలు)లకు మద్దతు ధర లభించకపోవటంతో ఎద్దుల బండిపై మాచర్ల చుట్టు పక్కల గ్రామాల్లో తిరిగి అమ్ముకుంటున్నాడు. యోహాన్ మాట్లాడుతూ తాను పండించిన చిలకడదుంపలతో బాటు ఇతర రైతుల వద్ద కొంత సరుకును కొనుగోలుచేసి, తనతోపాటు ఎనిమిది మంది రైతులను కలుపుకొని ఈ ప్రాంతానికి వచ్చి, ఊరూర తిరుగుతూ అమ్ముకుంటున్నట్లు తెలిపారు. సరుకు మొత్తం ఒకేసారి తెచ్చుకొని ఈ

మాచర్లలో చిలకడదంపలు అమ్ముకుంటున్న ప్రకాశం జిల్లా రైతు

ప్రాంతంలో నిలువ చేసుకొనేందుకు వెసులుబాటు లేకపోవటంతో సరుకు అయిపోయినప్పుడల్లా తమ ప్రాంతం నుండి మినీ లారీ ద్వారా తెప్పించుకుంటున్నట్లు తెలిపారు. ఇలా రెండు, మూడు నెలల పాటు అమ్ముకుంటుఆమని చెప్పారు. సరుకు నిల్వచేసుకోవటానికి, అమ్ముకోవటానికి రైతుబజార్లుంటే తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పాడు. తాము ఎద్దుల బండితో ప్రధాన రహదారి పక్కన వున్న గ్రామాలు, పట్టణాలతో తిరుగుతూ అమ్ముకుంటామని, అన్నా క్యాంటీన్లులో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు తింటున్నామన్నారు. రాత్రులు బండిపైన నిద్రపోతామని చెప్పారు. అయితే ఈ వేసవిలో ఎద్దులకు నీటికి ఇబ్బందిగా ఉన్నదని చెప్పారు. కష్టమైనా రూపాయి మిగలాలంటే ఇలా తిరిగి అమ్ముకోవాల్సిందేనని వాపోయాడు.

తెలంగాణ రాష్ట్రం, పెదఊర మండలం, కుంకుడుచెట్టు తండాకు చెందిన గిరిజనరైతు రమావత్ చందూనాయక్ తన పొలంలో పండిన వచ్చి వేరుశనగను ద్విచక్ర వాహనంపై మాచర్ల ప్రాంతంలో తిరుగుతూ అమ్ముకుంటున్నాడు. చందూనాయక్ మాట్లాడుతూ సరైన ధర లేకపోవటంతో స్వయంగా అమ్ముకునేందుకు మూడు, నాలుగు బస్తాల సరుకును ద్విచక్ర వాహనంపై తీసుకొొచ్చి ఈ ప్రాంతంలో

పచ్చి వేరుశెనగను అమ్ముకుంటున్న తెలంగాణ రైతు

తిరిగి అమ్ముకొని రాత్రికి ఇంటికి చేరతానని తెలిపారు. ఖర్చులన్నీ పోను రోజుకు రూ.వెయ్యి మిగులుతున్నాయని చెప్పాడు. తన పొలంలో పండిన పంటతో పాటు, మరికొంత మారు బేరానికి కూడా తీసుకుంటున్నట్లు చెప్పాడు. మాచర్ల మండలంలోని గిరిజన ప్రాంతాల్లో పండే పుచ్చకాయలను రైతులే ట్రాక్టర్లు, ఆటోలపై పట్టణానికి వచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు మండుటెండలో నిలబడి అమ్ముకొని వెళుతున్నారు. బొప్పాయి, బత్తాలు, జామ తోటల రైతులతో పాటు కొందరు కూరగాయాలు పండించే రైతులు కూడా రోడ్ల వెంట తిరిగి అమ్ముకుంటున్నారు. వీరందరి నోట వెంట వినపడేది.. పంటకు సరైన ధర లభించటం లేదని, తాము బజారుకెక్కి అమ్ముకుంటే కొంత ఆదాయం వస్తుందని, దళారులకు అమ్ముకుంటే నష్టం వస్తుందని. పంట కొనుగోలు కోసం పొలం వద్దకు వచ్చిన దళారులు వారికి ఇష్టమొచ్చిన రేటు అడుగుతున్నారని, తమమాదిరి తిరిగి అమ్ముకోలేని వారు వచ్చినకాడికే చాలని దళారులకు అమ్ముకుంటున్నట్లు తెలిపారు. రైతుల ఉత్పత్తులు అమ్ముకునేందుకు పట్టణాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. రైతుకు అన్ని రకాలుగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధపడితేనే రైతులు వ్యవసాయం చేయగలుగుతారని, లేకుంటే రైతు కనిపించడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్థలమిచ్చి, ప్రభుత్వమే ఇల్లు నిర్మించాలని వికలాంగుల వినతి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ప్రధాన రహదారికి దగ్గరలో వికలాంగులకు స్థలాలిచ్చి, ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఆదుకోవాలని అబ్దుల్‌కలామ్ సేవా సమితి అధ్యక్షులు షేక్ పాషావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం సేవా సమితి ఆధ్వర్యంలో వికలాంగులు ఆందోళన నిర్వహించారు. పాషావలి మాట్లాడుతూ వికలాంగులను ఆదుకునేందుకు వారికి ప్రత్యేక కాలనీని రహదారికి దగ్గరలో ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ మొత్తంతో బతుకుబండి సాగించే వారికి ఇంటి నిర్మాణం చేసుకునే ఆర్థిక స్థోమత ఉండదన్నారు. వారికి ప్రభుత్వమే స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేసి ఇస్తే ఎంతో మేలన్నారు. అనంతరం తహశీల్దార్ కిరణ్‌కుమార్‌కు వినతి ప్రతం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు షేక్ అన్వర్‌బాషా, ఆచారి, నాగేశ్వరరావు, ఆంజిబాబు, శంకర్ పాల్గొన్నారు.

ఎంఇసిలో మాచర్ల విద్యార్థిని పూజిత ప్రీతికి రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంక్

ప్రజాశక్తి - మాచర్ల

ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో పట్టణానికి చెందిన తిరివీధి పూజితప్రీతి ఎంఇసిలోరాష్ట్ర స్థాయి 7వ ర్యాంక్ సాధించారు. గుంటూరులోని మాస్టర్ మైండ్స్‌లో చదువుతున్న పూజిత ప్రీతి 500 మార్కులకుగాను 488 మార్కులు సాధించిన సందర్భంగా ఆవోపా సంఘ అధ్యక్షులు జెవికెఎస్ ప్రసాద్, ఓరుగంటి చెన్నకేశవరావులు అభినందించారు. ఉపాధ్యాయులు బోధించే నైపుణ్యాల పట్ల అవగాహనతో చదువు పట్ల శ్రద్ధ చూపటం వలన పూజిత ప్రీతి మంచి మార్కులు సాధించినట్లు చెప్పారు. విద్యార్థినిని కుటుంబీకులతోపాటు పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టు సంఘాల నాయకులు అభినందించారు.

డివైడర్‌పై కెసిపి సహకారంతో గ్రీనరీ

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక రింగ్ రోడ్డు నుండి పార్క్ సెంటర్ వరకు ఉన్న డివైడర్‌పై పట్టణంలోని కెసిపి సిమెంట్ సంస్థ వారి సహకారంతో గ్రీనరీని ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు తెలిపారు. గ్రీనరి ఏర్పాటు పనులను ఆయన మంగళవారం పరిశీలించి విలేకర్లతో మాట్లాడారు.

గతంలో వేసిన మొక్కలు ఆక్సిజన్ విడుదల చేయవని గమనించి వాటిని తొలగించినట్లు తెలిపారు. మాచర్ల పట్టణానికి ఉన్న ఒక్క డివైడర్ గ్రీనరి లేకుండా ఉన్న నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావుతో చర్చించి కెసిపి సిమెంట్ సంస్థకు లేఖ రాయగా వారు అంగీకరించారని తెలిపారు.

ఉత్తమ ప్రదర్శనగా ఉక్కునగర 'అ-సత్యం' నాటిక

ఉత్తమ నాటికకు బహుమతి అందిస్తున్న లావు రత్తయ్య

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని లింగారావుపాలెం గ్రామంలో మూడ్రోజులపాటు జరిగిన జాతీయస్థాయి నాటిక పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. మొత్తం 9 నాటికలు ప్రదర్శించగా వీటిలో ఉత్తమ నాటికలు, వ్యక్తిగత అవార్డులను పరిషత్ నిర్వాహకులు ప్రకటించగా బహుమతుల్ని విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య ప్రదానం చేశారు.

పిన్నమనేని మృత్యుంజయరావు రచించిచగా పి.బాలాజినాయక్ దర్శకత్వంలో ఉక్కునగరమైన విశాఖపట్నంలోని చెతన్య కళాస్రవంతి ప్రదర్శించిన 'అ-సత్యం' నాటిక ఉత్తమ ప్రదర్శనగా నిలిచింది. ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా టి.మాధవ్ రచించిన, ఆర్.వాసుదేవరావు దర్శకత్వం వహించిన యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ (విజయవాడ) వారి '27వ మైలురాయి', తృతీయ ప్రదర్శనగా పిటి మాధవ్ రచించిన గోపరాజు విజయ్ దర్శకత్వం వహించిన శ్రీ సాయి ఆర్ట్స్ (కొలకలూరు) వారి 'జనరల్ బోగీలు' ఎంపికైంది. సునయన నిర్వహణలో అక్కల తామేశ్వరయ్య రచించి, వడ్డాది సత్యనారాయణ దర్శకత్వం వహించిన యువభేరి థియేటర్స్ (హైదరాబాద్) వారి 'నాశత్రువు' నాటిక ప్రత్యేక జ్యూరీ అవార్డు కైవసం చేసుకుంది.

వ్యక్తిగత ప్రతిభల విభాగంలో... ఉత్తమ దర్శకుడిగా 'అ-సత్యం' నాటికకు బాలాజీ నాయక్, ఉత్తమ రచనగా '27వ మైలురాయి'కు పీటీ మాధవ్, ఉత్తమ నటుడిగా '27వ మైలురాయి' నాటికలో పవన్, ఉత్తమ నటిగా అదే నాటికలో సురభి ప్రభావతి, ఉత్తమ సహాయ నటుడు 'జనరల్ బోగీలు'లో కె.నాగేశ్వరరావు, ఉత్తమ సహాయ నటిగా 'కిడ్నాప్'లో అమృత వర్షిణి, ఉత్తమ విలన్‌గా 'జనరల్ బోగీలు'లో గోపరాజు విజయ్, ఉత్తమ హాస్యనటుడుగా 'నా శత్రువు'లో జ్యోతిరాణి, ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్టుగా 'చిగురుమేఘం'లో కావూరు సత్యనారాయణ, ఉత్తమ బాలనటుడుగా 'కిడ్నాప్'లో లోకేష్, ఉత్తమ బాలనటిగా 'నా శత్రువు'లో యష్విక్, ఉత్తమ రంగాలంకరణ 'అ-సత్యం'కు ఎం.సత్తిబాబు, ఉత్తమ ఆహార్యం 'నా శత్రువు' నాటిక, ఉత్తమ సంగీతం '27వ మైలురాయి'కు లీలామోహన్ దక్కించుకున్నారు.

జ్యూరీ అవార్డుల విభాగంలో... 'విడాకులు కావాలి' నాటికలో జి.వసంతయామిని, 'జనరల్ బోగీలు'కి పి.విజయ్, 'కిడ్నాప్'లో ఎస్.పూజిత బహుమతులు పొందారు. కార్యక్రమంలో అధ్యక్షులు కట్టా శ్రీహరిరావు, ఉపాధ్యక్షులు తోకల సాంబశివరావు, నంబూరు వీరాంజనేయులు, కార్యదర్శి మండెపూడి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు మల్నేని సీతారామాంజనేయులు, కనపర్తి శ్రీనివాసరావు, కోశాధికారులు కట్టా వీరాంజనేయులు, నంబూరు శివరామకృష్ణ, నంబూరు ఉల్లయ్య, జరుగుల రామారావు ఉన్నారు.

నేడు బర్లీ పొగాకు రైతుల ధర్నా

ప్రజాశక్తి-చిలకలూరిపేట

బర్లీ పొగాకు రైతులు సమస్యల పరిష్కారానికి స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఉదయ 10 గంటలకు నిరసన ఉంటుందని సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రటకన జారీ చేశారు. నిత్యం రైతుల జపం చేసే ప్రభుత్వాలు పంటలకు మాత్రం మద్దతు ధరల్లేకుండా చేస్తున్నాయని విమర్శించారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో గతేడాది పొగాకు ధర బాగున్నాయని ఈ ఏడాది ఎక్కువ మంది సాగు చేశారని, ప్రస్తుతం మార్కెట్లో ధర పతనమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, దీనికితోడు కంపెనీ వాళ్లు రైతుల వద్ద పొగాకును కొనుగోలు చేయడంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొగాకు బోర్డు పరిధిలోను, మార్కెఫెడ్ ద్వారా పొగాకు కొనాలని కోరారు. ఈ అంశంపై జరిగే ధర్నాలో రైతులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేదలకు ఇళ్లపట్టాలివ్వాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

ప్రజాశక్తి మంగళగిరి

ఎన్నికలకు ముందు మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకొని నివాసముంటున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు అన్నారు. మంగళవారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో మంగళగిరి నియోజకవర్గ విస్తృత సమావేశం ఎస్ఎస్ చెంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో బాబురావు మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్ ధరలను పెంచిందని, పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యుత్ ఛార్జీలు పెంచము అని చెప్పి, అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.16 వేల కోట్లు విద్యుత్ భారాలు వినియోగదారులపై వేశారని విమర్శించారు. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలపై భారాలు వేస్తున్నారని అన్నారు. స్మార్ట్ మీటర్లు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాజధానిలో వెంటనే అభివృద్ధి పనులను ప్రారంభించాలని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ మాట్లాడుతూ ఎంటిఎంసి పరిధిలో ఆస్తి పన్ను అత్యధికంగా పెంచారని వాటిని వెంటనే తగ్గించాలని, కృష్ణానది పై రిటైనింగ్ వాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని అన్నారు. రోడ్లు డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 3,000 మందికి మాత్రమే ఇళ్లపట్టాలిచ్చారని, ఇంకా 19,000 మందికి పట్టాలు ఇవ్వాల్సి ఉందని, వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమా వేశంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి, ఈమని అప్పారావు, బి వెంకటేశ్వర్లు, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, జిల్లా కమిటీ సభ్యులు డి శ్రీనివాస్ కుమారి, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి బాలకృష్ణ, సిపిఎం తాడేపల్లి రూరల్, మంగళగిరి మండలం కార్యదర్శి పి కృష్ణ, యు దుర్గారావు, సిపిఎం రాజధాని కమిటీ సభ్యులు ఏం భాగ్యరాజు, మంగళగిరి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, నాయకులు వేముల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిహెచ్ బాబురావు

డాక్టర్ వెంకటరత్నం భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న గుంటూరు విజయకుమార్ తదితరులు

డాక్టర్ వెంకటరత్నం సంస్మరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న పాశం రామారావు

వెంకటరత్నం ఆశయాలు సాధించడమే ఆయనకు అర్పించే నివాళి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

డాక్టర్ వెంకటరత్నం తన జీవితాంతం పేదల అభ్యున్నతి కోసం కృషి చేశారని ఆయన ఆశయాలను కొనసాగించడమే వారికి అర్పించే నివాళి అని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు తెలిపారు. సోమవారం మృతి చెందిన డాక్టర్ రావిపాటి వెంకటరత్నం అంత్యక్రియలు మంగళవారం ఫిరంగిపురంలో నిర్వహించారు. ఆయన స్వగృహంలో సిపిఎం నాయకులు డాక్టర్ వెంకటరత్నం భౌతిక కాయాన్ని పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి అధ్యక్షతన నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో రామారావు మాట్లాడారు. పేద కుటుంబంలో జన్మించిన వెంకటరత్నం తుదికంటూ పేదల సమస్యలపై పోరాటాలు చేశారని, ఫిరంగిపురం ప్రాంతంలో జరిగిన అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని తెలిపారు. ప్రజాశక్తి ఏజెంటుగా బాధ్యతలు దీర్ఘకాలం నిర్వహించారని, మండల పరిసర గ్రామాల్లో ప్రజాశక్తి పత్రికను స్వయంగా పంపిణీ చేశారని తెలిపారు. ఆయన మృతి సిపిఎం ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ కుమార్ మాట్లాడుతు ఫిరంగిపురం శాఖను నిలబెట్టడంలో కృషి చేశారని, పేదలకు వైద్యసేవలు అందించేందుకు నిరంతరం కృషి చేశారని తెలిపారు. ఆ ప్రాంతంలో సిపిఎం శిక్షణాతరగతులు, సమావేశాలు నిర్వహించిన సందర్భాల్లో వెంకటరత్నం ఆయన భార్య వెంకటలక్ష్మి కార్యక్రమం జయప్రదం అయ్యేందుకు అంకిత భావంతో కృషి చేసేవారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు, పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, వై రాధాకృష్ణ ఎలక్ష్మేశ్వరరెడ్డి, ఆంజనేయలు నాయక్ తదితరులు ప్రసంగించారు. దేశంలో మతోన్మాద ప్రమాదం, నూతన ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో ప్రజలపై భారాలు పెరిగాయన్నారు. ప్రజాసమస్యలపై పోరాటడమే వెంకటరత్నంకు అర్పించే నివాళి అని తెలిపారు. వారి కుటంబసభ్యులకు నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య , సిపిఎం పల్నాడు జిల్లా నాయకులు గుంటూరు మల్లేశ్వరి, గుంటుపల్లి రజని, జి రవిబాబు, మండల నాయకులు వెంకటరెడ్డి, హోచిమిన్, జి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వెంకటరత్నం అంత్యక్రియలు మధ్యాహ్నం 3గంటలకు ఫిరంగిపురంలో నిర్వహించారు.

డాక్టర్ వెంకటరత్నం (ఫైల్‌ఫొటో)

మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తాం

రూ.65,912 కోట్లతో నిర్మాణ పనులు - నెలాఖరుకు 15 వేల మంది కార్మికులు : మంత్రి నారాయణ

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు అన్యాయం జరగదని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి నారాయణ అన్నారు. మంగళవారం రాజధాని ప్రాంతం, మండలంలోని అనంతవరంలో అమరావతి నిర్మాణానికి వినియోగించే గ్రావెల్ లభ్యత కోసం కొండ ప్రాంతాలను మంత్రి, మైనింగ్ అధికారాలు పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులు 'ఇప్పటికే రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాలు రైతులు ఇచ్చారని, మరో 40వేల ఎకరాలు తీసుకోనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తామిచ్చిన భూములను అభివృద్ధి చేయకుండా మరో 40 వేల ఎకరాలు తీసుకోవడంపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారని అనగా రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మంత్రి అన్నారు. రాజధానిలో రూ 64,912 కోట్లతో 92 పనులను ప్రారంభించామన్నారు. ఈనెలాఖరుకు 15 వేల మంది కార్మికులు వస్తున్నారని చెప్పారు. రాజధాని రైతులకు చెప్పినవన్నీ చేస్తున్నామన్నారు.అధికారులకు 4 వేల భవనాల నిర్మాణం ఏడాది లోగా, ఏడాదిన్నర లోగా ట్రంక్ రోడ్ల నిర్మాణం, రెండున్నర ఏళ్ళల్లో లే ఔట్ లలో రోడ్లు, మూడేళ్ళలో ఐ కానిక్ టవర్ల నిర్మాణం పూర్తిచేయడం జరుగుతుందని మంత్రి చెప్పారు. పక్కా ప్రణాళికతో రాజధాని నిర్మాణం జరుగుతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో రాజధాని పనుల ప్రారంభానికి ఆటంకాలు వచ్చాయన్నారు. న్యాయపరమైన సమస్యలు అధిగమించేందుకు 8 నెలలు పట్టిందని చెప్పారు అమరావతి పనులకు అవసరమైన గ్రావెల్ కోసం గనుల శాఖ 851 ఎకరాలను సిఆర్‌డిఎకు కేటాయించిందని చెప్పారు. గతంలో అనంతవరం కొండను సిఆర్‌డిఎ కు కేటాయించగా గత ప్రభుత్వంలో 8 మీటర్ల లోతు వరకూ తవ్వేశారని అన్నారు. తవ్విన ప్రాంతాన్ని ఏదైనా అవసరానికి ఉపయోగించాలని చూస్తున్నామని మంత్రి చెప్పారు. రాజధాని నిర్మాణానికి మరో 40 వేల ఎకరాలు ఎందుకు.. అని అడగ్గా, రాజధానిలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు కట్టాలనేది ముఖ్యమంత్రి ఆలోచనని మంత్రి అన్నారు. మంగళగిరి, తాడేపల్లి, గుంటూరు, విజయవాడలను కలిపి మెగాసిటీగా చేయాలనేది లక్ష్యమన్నారు. ఎయిర్ పోర్టు కోసం కనీసం 5 వేల ఎకరాలు అవసరమవుతుందని, అదే ల్యాండ్ పూలింగ్ ద్వారా అయితే రైతులకు భాగస్వామ్యం కల్పించడం, అభివృద్ధి పనులకు 30 వేల ఎకరాలు అవసరం అవుతుందన్నారు. భూసేకరణ ద్వారా తీసుకుంటే రైతులు నష్టపోతారని... సమీకరణ చేయాలని స్థానిక ఎమ్మెల్యేలు కోరారని మంత్రి చెప్పారు. భూ సేకరణా..భూ సమీకరణ అన్న దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తామన్నారు. మంత్రి వెంట మైనింగ్ శాఖాధికారులతో పాటు సి ఆర్ డి ఎ,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అనంతవరం కొండప్రాంతంలో పర్యటిస్తున్న మంత్రి నారాయణ

పతకాలు సాధించిన పవర్ లిఫ్టర్లతో అసోసియేషన్ ప్రతినిధులు

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లాకు పతకాలు

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 11, 12,13 తేదీల్లో గుడివాడ పట్టణంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్లాసిక్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ అండ్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ మరియు బెంచ్ ప్రెస్ (మెన్ అండ్ ఉమెన్) ఛాపియన్షిప్ పోటీలలో గుంటూరు జిల్లా నుంచి ఉమెన్, మెన్ పవర్ లిఫ్టర్లు వివిధ విభాగాల్లో 20 బంగారు,14 రజత, 4 కాంశ్య పతకాలు సాధించారని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయ భాస్కర రావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని మంగళవారం తెలిపారు. ఈ పోటీల్లో టీమ్ ఛాపియన్‌షిప్ గుంటూరు జిల్లా మహిళా పవర్ లిఫ్టింగ్ సబ్ - జూనియర్ టీమ్ రెండవ స్థానం, జూనియర్ టీమ్ మొదటి స్థానం, సీనియర్ టీమ్ మూడవ స్థానం సాధించారని తెలిపారు. మెన్ పవర్ లిఫ్టింగ్ సబ్ జూనియర్ టీమ్ మూడవ స్థానం, జూనియర్ టీమ్ మూడవ స్థానం సాధించారు, ఓవర్ ఆల్ (మెన్ అండ్ ఉమెన్స్)పవర్ లిఫ్టింగ్ టీమ్ 38 పతకాలతో ఓవర్ ఆల్టీమ్ ఛాంపియన్షిప్ రెండవ స్థానం సాధించారని చెప్పారు. సబ్ జూనియర్ జూనియర్, సీనియర్, మాస్టర్స్ విభాగలలో స్ట్రాంగ్ ఉమెన్‌గా 4 పతకాలు సాధిచారన్నారు.పతకాలు సాధించిన ప్రతి ఒక్కరినీ గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఆర్ ఎన్ వంశీకృష్ణ, ట్రెజరర్ గుమ్మడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు బి ప్రసాద్, పి భాస్కర్, బి. చంద్రిక, జాయింట్ సెక్రటరీలు ఘట్టమనేని సాయి రేవతి, ఎస్ డి. మస్తాన్ వలి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఏ పవన్ కుమార్, ఎస్.కె. సుభాని, జి మల్లేశ్వరరావు, పి సందీప్, కె మధు బాబు అభినందనలు తెలియజేశారని వారు తెలిపారు.

వాకర్స్‌తో మాట్లాడుతున్న కమిషనర్

సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశకి-గుంటూరు

వార్డు సచివాలయ కార్యదర్శులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం బ్రాడీపేట, కోబాల్ట్‌పేట, లక్ష్మీపురం, ఎన్‌టిఆర్ స్టేడియం, ఏటి అగ్రహారం, చుట్టగుంట జంక్షన్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివద్ధి పనులను పరిశీలించి, ప్రజలతో మాట్లాడారు. తొలుత ఎన్‌టిఆర్ స్టేడియంలో వాకర్స్‌తో మాట్లాడగా, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, వీధి కుక్కల సమస్యలు కమిషనర్ దృష్టికి తెచ్చారు. వాకింగ్ ట్రాక్ మరమత్తుల పనులకు సంబంధించిన ఫైల్‌ని అక్కడే అమోదించి, వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఫ్రిజ్ మరమ్మతులకు గురవ్వడం గమనించి, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కంకర గుంట ఆర్‌యుబి వద్ద జరుగుతున్న రోడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. చుట్టగుంట జంక్షన్‌లో పర్యటించి, అవుట్‌ఫాల్ డ్రైన్ విస్తరణ చేపట్టడానికి పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో డిఈఈలు రమేష్‌బాబు, మధుసూదన్, ఏసిపి రెహ్మాన్ పాల్గొన్నారు.

మున్సిపల్ ఆస్తి పన్ను బకాయి పెనాల్టీపై 50 శాతం రాయితీ

మున్సిపల్ కమిషనర్ వేణుబాబు

ప్రజాశక్తి - మాచర్ల :

కమిషనర్ డి. వేణుబాబు

మున్సిపల్ ఆస్తి పన్ను ఎలాంటి బకాయిలు లేకుండా చెల్లిం చే వారికి ప్రభుత్వం పలు రాయితీలు కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ డి.వేణు బాబు తెలిపారు. ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు బకాయి ఉన్న ఆస్తి పన్ను పూర్తిగా చెల్లిస్తే పెనాల్టీపై 50 శాతం రాయితీ ఉంటుందన్నారు. 2025-26 సంవత్సరానికి చెందిన పన్ను మొత్తాన్ని ఏకమొత్తంగా చెల్లిస్తే 5శాతం రాయితీని ప్రభుత్వం ప్రకటించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన రాయితీ కేవలం ఈ నెలఖారులోపు పూర్తి మొత్తం చెల్లించే వారికి వర్తిస్తుందని వివరించారు. పన్ను చెల్లింపు దారులు మీ సచివాలయ సిబ్బంది ద్వారాగాని, నేరుగా మున్సి పల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ యందు ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లించవచ్చునని వివరించారు.

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అవసరం

ప్రజాశక్తి - వినుకొండ

గర్భిణీలు, బాలింతలు సరైన సమయాల్లో పౌష్టిక ఆహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని సిడిపిఓ బి.అరుణ అన్నారు. బొల్లాపల్లి మండలంలోని నాయుడుపాలెం గ్రామంలోని అంగ న్వాడి కేంద్రంలో ఏడవ పోషణ పక్షోత్సవాలను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అరుణ మాట్లాడుతూతల్లులకు, గర్భిణీలకు, బాలికలకు మిల్లెట్స్ గురించి, రక్తహీనత, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ఆశావర్కర్లు ఏఎన్ఎంలు సచివాలయ సిబ్బంది గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.

లస్సీ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

పారిశుధ్య కార్మికులకు లస్సీ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక కళా మందిర సెంటర్‌లో ఉన్న గాంధీపార్క్ ఆవరణ లో డివిజన్-2 శానిటేషన్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులకు ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో మంగళవారం లస్సీ పంపిణీ చేశారు. కార్యక్రమం లో ఏపీయూ డబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అడపా అశోక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీత పారిశుధ్య కార్మికులకు లస్సీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పట్టణాలను శుభ్రంగా ఉంచడానికి నిరంతరం కృషి చేసే పారి శుధ్యకార్మికుల సేవ వెల కట్ట లేనిదన్నారు. కార్యక్రమంలో తోట మల్లికార్జున్‌రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీత, ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సెక్రటరీ షేక్ దరియావలి, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడు చందు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా రెండవ రోజు వినుకొండ అగ్నిమాపక కేంద్రం అధికారి, సిబ్బంది వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, వెన్నెల సూపర్ మార్కెట్, కీర్తి సినిమా హాలులోని సిబ్బందికి చుట్టుపక్కల ప్రజలకు వేసవిలో ఫైర్ యాక్సిడెంట్లు జరగకుండా వాటి గురిం చి అవగాహన కల్పించడం కోసం డెమో ద్వారా తగు జాగ్రత్త చర్యలు ఎలా తీసుకోవాలో తెలియజేశారు. కార్యక్రమం లో వినుకొండ అగ్నిమాపక కేంద్ర అధికారి బి.నాగేశ్వరరావు, లీడిం గ్ ఫైర్ మాన్ కే. శ్రీనివాసరావు, డ్రైవర్ ఆపరేటర్స్ ఎస్వీ. రమణారెడ్డి, కె.రవికుమార్, ఫైర్‌మాన్స్ ఎస్ .కేశవ బాబు, జి.ప్రభాకర్‌రెడ్డి, ఎం.కోటేశ్వరరావు, ఎస్.కె.మస్తాన్, ఎం.మలి కార్జున రావు, హెూంగార్డ్స్ జి.రామకృష్ణా రావు, పి. భాష ఖాన్, డి.మస్తాన్ వలి, ఎ. శ్రీను పాల్గొన్నారు.

మదమంచిపాడు తిరనాళ్లకు పగడ్బందీగా ఏర్పాట్లు : చీఫ్ విప్ జీవీ

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వినుకొండ

మదమంచిపాడు వీరాంజనేయులు స్వామివారి తిరనాళ్లలో సందర్శకులకు ఇబ్బందులేవీ రాకుండా ఏర్పా ట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అందుకోసం మంచినీళ్లు, శాంతిభద్రతల నుంచి తీర్థప్రసాదాల వరకు లోపాలకు తావులేకుండా చర్యలు ఉండాలని అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈనెల 17వ తేదీ నుంచి ప్రారంభం కాబోతున్న మందమంచిపాడు శ్రీ వీరాంజనేయస్వామి తిరునాళ్లపై మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. తాగునీటి సమ స్య తలెత్తకుండా తాగునీటి ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఆర్టీసీ తరపున రూ.20కే ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది 24గంటలు మూడు షిఫ్టుల్లో అన్ని అత్యవసర సేవలు అందుబాటులో ఉంటారన్నారు. కార్యక్రమంలో తహశీ ల్దార్ సురేష్ నాయక్, దేవదయ శాఖ సుధాకర్ రెడ్డి, ఫైర్ స్టేషన్ నాగేశ్వరరావు, ఆర్టీసీ డిఎం నాగేశ్వరరావు, సీఐ శోభన్ బాబు పాల్గొన్నారు.

ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో కోరో హెల్త్ ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలోని ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో మంగళవారం బెంగుళూరుకు చెందిన కోరో హెల్త్ సంస్థ ప్రతినిధులు ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ, ఫార్మాడి విద్యార్థులకు రాత, మౌఖిక, హెచ్ఆర్ విభాగాలలో నిర్వహించిన ఇంటర్వ్యూ లలో ప్రతిభ చాటిన వారిని గుర్తించి ఉద్యోగాలకు ఎంపిక చేశా రని కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆమె మాట్లాడుతూసాఫ్ట్వేర్ సంబంధిత ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పటికీ మెడికల్ కోడింగ్‌కు ప్రాధాన్యత సంతరించు కుందన్నారు. ప్రాంగణ ఎంపికలలో వివిధ కళాశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొ నగా 35 మంది విద్యార్థులు మెడికల్ కోడింగ్ ఉద్యోగా లకు ఎంపికవగా తమ కళాశాల విద్యార్థులు 30మంది ఉన్నారని ప్రిన్సిపల్ డాక్టర్ పి.భార్గవ్ భూషణ్‌రావు అన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను టిపిఎం. మురళీకష్ణ, డీన్ డాక్టర్‌లక్ష్మీ సురేఖ, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది సంస్థ ప్రతినిధులు క్లింటన్ ఆర్థిక్ రాజ్, నరేష్ అభినందించారు.

ప్రకృతి వ్యవసాయంలో అంతర పంటలతో అదనపు ఆదాయం

ప్రజాశక్తి-ఈపూరు

ప్రకతి వ్యవసాయ విధానంలో అంతర పంటలు సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొంద వచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయ శిక్షకులు సైదయ్య అన్నారు. స్థానిక రైతు సేవ కేంద్రంలో శాఖ, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ గ్రామసభను మంగళవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సైదయ్య మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విభా గంలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో అనుబంధ శాఖలతో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు పెంచేలా రైతులకు సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. అనం తరం గ్రామంలో ప్రకతి వ్యవసాయ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శేషు, మాస్టర్ ట్రైనర్స్ ప్రకాషరావు, భాస్కరరావు, వేణు గోపాల్, ఫార్మర్ సైంటిస్ట్ రాజారెడ్డి, మండలసమాఖ్య అధ్యక్షురాలు కాసు లు, వివోఏలు మాధవి, చైతన్య, భాగ్యమ్మ పాల్గొన్నారు.

పంచ ప్రాధాన్యాలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-ఈపూరు

ఉపాధి హామీ పథక పనులలో పంచ ప్రాధాన్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు డ్వామా పిడి శిద్ధలింగమూర్తి అన్నారు. మండలంలోని గోపువారి పాలెం, చిట్టాపురం, కొండాయపాలెం గ్రామాలలో నిర్మాణంలో ఉన్న పశువుల నీటి తొట్టెలు, సేద్యపు కుంటలు,పంట కాలువలను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పీడీ మాట్లాడుతూ పంచ ప్రాధాన్యాలైన పశువుల నీటి తొట్టెలు, సేద్యపు నీటి కుంటలు,పంట కాలువలు పునరుద్ధరించడం, చెరువులు, కుంటలను సమగ్రంగా అభివృద్ధి పరచుట, ఉపాధి కూలీ లకు దినసరి వేతనం 300 పొందేలా పని కల్పించడం వంటి లక్ష్యాలను పూర్తిచేసేలా చర్యలు చేపడుతున్నా మన్నారు. జిల్లాలో 370 పశువుల నీటి తొట్టెలు మంజూరు కాగా 187 పూర్తయ్యాయన్నారు. రేపటికల్లా 100 శాతం పూర్తిచేసేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశా మన్నారు. అనంతరం ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె ప్రభాకర రావు, ఏపీఓ పుష్పరాజ్, ఈసీలు, టిఏలు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

శ్రీ రామక్రిష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం చేపట్టటం అభినందనీయ మని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహరావు అన్నారు. స్థానిక శ్రీశైలం రహదారిలోని స్వామి వివేకా నంద సేవాశ్రమంలో మంగళవారం ఉదయం చైర్మన్ నరసింహరావు ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్య క్రమాన్ని ప్రారంభించారు. ముందుగా వివేకానందుని చిత్ర పటా నికి పూలమాల వేసినివాళులు అర్పించారు. చైర్మన్ పోలూరి నరసింహరావు మాట్లా డుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఆధునిక నైపుణ్యా లను నేర్పించే మంచి కార్యక్రమాన్ని శ్రీ రామక్రిష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మెట్టు గోవిందరెడ్డి ప్రారంభించటాన్ని అభినందించారు ఎస్‌కెబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజి లెక్చరర్ భారతి మాట్లాడుతూ కంప్యూటర్‌పై అవగాహన, నైపుణ్యాలను చిన్న క్లాసుల నుండి అలవాటు చేసుకోవా లని సూచిం చారు. సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 15 నుండి మే 14వ తేది వరకు రోజు ఉదయం 8 నుండి 9.30 వరకు కంప్యూటర్ శిక్షణ తరగతులు ఉంటాయన్నారు.

వివేకానందునికి నివాళి అర్పిస్తున్న అతిథులు

ఎమ్మెల్యేచే పిల్లలకు ఉపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కూటమి ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతని స్తుందని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ కార్యా లయంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై 45 మంది విద్యార్థులకు ఉపకారణాలు, వినికిడి పరికరా లు, బ్యాటరీ ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. కార్య క్రమంలో ఆర్డీవో జి.రమణకాంతరెడ్డి, పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ టిడిపి నాయకులు యెలినేడి రామస్వామి, దరువూరి నాగేశ్వరరావు, జనసేన నాయకులు తవిటి భావనారాయణ, బిజేపి నాయకులు కట్టా శంకర రావు పాల్గొన్నారు.

ఉపకరణాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ

విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రధానోపాధ్యాయులు హవీలా

భారత స్కౌట్ అండ్ గైడ్స్ ట్రూప్ యూనిట్ ప్రారంభం

ప్రజాశక్తి - వినుకొండ

పీఎం శ్రీ పథకంలో భాగంగా మంగళవారం పల్నాడు జిల్లా వినుకొండ బాలుర ఉన్నత పాఠశాలలో భారత స్కౌట్ అండ్ గైడ్స్ ట్రూప్ యూనిటును ప్రధానోపాధ్యాయురాలు పి. హవీలా ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశభక్తిని పుణికి పుచ్చుకొని ప్రతివిద్యార్థి నిజాయితీ క్రమశిక్షణతో ఆపదలో ఉన్న వారికి సాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. అనంతరం స్కౌట్ వ్యవస్థాపకుడు బైడెన్ పావెల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తొలిబ్యాచ్‌లోని 26మంది విద్యార్థులకు స్కౌట్ యూనిఫామ్ దుస్తులు అంద జేసి స్కౌట్ విధి విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ పీడి.కే ఉదయరాజు, టీచర్లు డి. జ్యోతి, ఏ. విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రయాణికులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా సత్తెనపల్లి అగ్నిమాప కేంద్ర అధికారి ఎంవి సుబ్బారావు ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, తాలూకా సెంటర్, రైల్వే స్టేషన్ ప్రాంతాలలో ప్రయాణికులకు కరపత్రాలు ద్వారా మంగళవారం అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో సీనియర్ లీడింగ్ ఫైర్ మాన్ ఆలా శ్రీనివాసరావు డ్రైవర్ ఆపరేటర్ సిహెచ్ సాగర్‌బాబు ఫైర్ మాన్లు ఎం.మోహన్ బాబు బి నాగేశ్వరావు షేక్ బాజ్జి పాల్గొన్నారు.

యడ్లపాడు వాసి రాజశేఖర్ కన్నుమూత

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడుకు చెందిన విద్యారంగ వ్యాసకర్త తెలగతోటి రాజశేఖర్ (63) మంగళవారం ఉదయం అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. కొంతకాలంగా లంగ్ క్యాన్సర్‌తో బాధ పడు తున్న ఆయన, గుంటూరులోని అమెరికన్ అంకాలజీ హాస్పి టల్‌లో చికిత్స పొందుతున్న సమయంలో మతిచెందారు. సుదీర్ఘ కాలం విద్యా రంగంలో సేవలందించిన రాజశేఖర్ తండ్రి రాజే శ్వరరావు లూథరన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా, తల్లి కనకవల్లి అదే పాఠశాలలో టీచర్‌గా సుదీర్ఘ కాలం పనిచేశారు. 17 ఏళ్ల కిందట తండ్రి రాజేశ్వరరావు మతి చెందగా తల్లి కనకవల్లి ఉన్నారు. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉండగా, వీరిలో పెద్దవాడైన రాజశేఖర్ పలు ప్రైవేట్ పాఠశాల ల్లో సబ్జెక్ట్ టీచర్, పీఈటీగా తమ సేవలతో విద్యార్థుల హృదయాల్లో స్థానం సంపాదించారు. రాజశేఖర్ సతీమణి రజిని ప్రస్తుతం బోయపాలెం వేదపాఠశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రాజశేఖర్, రజిని దంపతులకు ఇద్దరు కుమార్తె లు ఉండగా, ఒకరు ఐవోబి మేనేజర్‌గా, మరోకరు ఉన్నత విద్యలో కొనసాగుతున్నారు.

నేడే ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెదకూరపాడు

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధ వారం మెగా ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని పెదకూర పాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్తిమళ్ళ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించటం జరుగుతుందన్నారు. కాటూరి మెడికల్ ఆసు పత్రి వైద్యులు సిబ్బంది సేవలు అందిస్తారని తెలిపారు. అవకా శాన్ని పెదకూరపాడు పరిసర గ్రామ ప్రజలందరూ వినియో గించు కోవాలని కోరారు. వైద్యశిబిరానికి హాజరయ్యేవారు తప్పని సరిగా ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ వెంట తీసుకొని రావాలని ఆయన కోరారు.

నూతనంగా ఎన్నికైన సత్రం కమిటీ బృందం

ముగిసిన వాసవీకన్యకా పరమేశ్వరి అమ్మవారి సత్రం కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బోస్ రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం సత్రం కమిటీ పాలకవర్గం ఎన్నిక మంగళవారం ముగిసింది. గత ఆదివారం ఎన్నికలలో పోటీపడిన ఇరువర్గాలు వాదోపవాదాలు, తోపులాటల మధ్య పోలీసుల జోక్యంతో ఎన్నిక వాయిదా పడిన సంగతి తెలిసిందే. తిరిగి మంగళవారం ఎన్నిక ప్రక్రియకు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించి, కేవలం సభ్యులను మాత్రమే లోనికి అనుమతించారు. ఎన్నికలలో అధ్యక్ష కార్యదర్శులుగా పెండ్యాల వెంకటరావు, తాతా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా బచ్చు సాంబశివరావు, జాయింట్ సెక్రెటరీగా పెండ్యాల సుబ్బారావు, కోశాధికారిగా శ్రీరామ్ రాజా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నూకల రాధాకష్ణమూర్తి, కొప్పురావూరి హరికిషోర్, మువ్వల సుబ్బారావు, డోగిపర్తి చంద్రశేఖర్, చందోలు రమేష్ బాబు, మాజేటి కృష్ణ కిషోర్, కొల్లిపర రాధాకష్ణమూర్తి, దేశు యుగంధర్, దేసురవికుమార్, కూరపాటి రవి కుమార్, మానేపల్లి చంద్రశేఖర్, తవ్వా నాగప్రసాద్ ఎన్నికయ్యారు. మొత్తం 400 మంది సభ్యులలో 330 మంది ఆమోదం తెలిపినట్లు అధ్యక్షులు సుబ్బారావు చెప్పారు.

అంబేద్కర్ పురస్కారం అందుకున్న కవి ఆళ్ల

ప్రజాశక్తి - తెనాలి

డాక్టర్ ఆళ్ల నాగేశ్వరరావు

హైదరాబాద్‌కు చెందిన తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక ఎపి, తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, పాండిచ్చేరి, యానాం రాష్ట్రాలలో ఉన్న తెలుగుకవులకు అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పురస్కారాలను అందించింది. సాహితీ రంగంలో పట్టణానికి చెందిన కవి, రచయిత ఆళ్ళ సేవలను ప్రశంసిస్తూ అందించిన పురస్కారాన్ని, ప్రశంసా పత్రాన్ని వాట్సప్ వేదికగా సోమవారం అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు సాహితీప్రియులు అభినందించారు.

అవగాహన ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

గ్రామసభ అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాల గ్రామ పరిధిలోని పొలాలకు సంబంధించి రీసర్వే నిర్వహించనున్నట్లు తహశీల్దార్ సునీత తెలిపారు. పైస్థాయి అధికారుల సూచన మేరకు మంగళవారం గ్రామంలో రైతులకు అవగాహన కల్పించేందుకు ర్యాలీని నిర్వహించారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ గ్రామసభలో రైతులందరూ పాల్గొనాలని కోరారు. దుగ్గిరాల గ్రామ పరిధిలో పొలాలు కలిగి ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు కూడా ఈ గ్రామ సభకు హాజరు కావాలని కోరారు. గ్రామ పరిధిలో 2002 ఎకరాలు భూములు ఉన్నాయని దానిని ఆరు బ్లాకులుగా విభజించి మూడు టీమ్‌లతో సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు వారి పొలాలకు సంబంధించిన పత్రాలతో పొలాలకు రావాలని కోరారు. ఈ ర్యాలీలో ఎంపీడీవో ఈ శ్రీనివాసరావు ఆర్ఐ త్రివేణి ఈఓపిఆర్‌డి జవహర్లాల్ నెహ్రూ గ్రామ కార్యదర్శి వివేకానంద మండల సర్వేయర్ గోపాలరావు వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

133వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న రిలే దీక్షలు మంగళవారం నాటికి 133వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో వై సాంబశివరావు, కే ఆదినారాయణ, ఎం గురవయ్య, వై నాగేశ్వరరావు, కె అగ్గయ్య కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో 150 మంది కార్మికులు చనిపోయిన హదయ విదారక సంఘటనను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని

దీక్షల్లో కూర్చున్న కార్మికులు

కోరారు. న్యాయబద్ధమైన ఈ సమస్యను పరిష్కరించడంలో చొరవ జూపాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, ఎస్ కే ఆరిఫ్, ఎండి ఇస్మా యిల్, టి నాగేశ్వరరావు, వై రమాదేవి, టి దుర్గా భవాని, ఈ.సారమ్మ, డి నాగమల్లేశ్వరి, ఎం శివకుమారి, బి అంకయ్య పాల్గొన్నారు.

గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించిన ఉషారాణి

ఉషారాణికి సర్టిఫికెట్ అందజేస్తున్న బ్రదర్ అనిల్

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని కొప్పురావురు గ్రామానికి చెందిన స్ఫూర్తి మహిళా సంక్షేమ అభివృద్ధి సంస్థ అధ్యక్షురాలు టి. ఉషారాణికి గిన్నిస్ బుక్ సంస్థ వారు సర్టిఫికెట్ మెడల్ అందించినట్లు మంగళవారం తెలియజేశారు. ఉషారాణి మాట్లాడుతూ 17 దేశాల నుండి డిసెంబర్ ఒకటవ తేదీన సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు హిల్లెల్ మ్యూజిక్ స్కూల్ విద్యార్థులు మాస్టర్ అగస్టీన్ దండంగి వారి ఆధ్వర్యంలో వీడియో రికార్డు చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరిగిందని గంటసేపు నాన్ స్టాప్ కీబోర్డ్ 1090 మంది బుక్ టైం లో ప్లే చేసిన వీడియోని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ వారు వీక్షించి ఎంపిక చేశారన్నారు. సోమవారం హైదరాబాద్ మణికొండలో నిర్వహించిన ప్రోగ్రాంలో హిల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టీన్ దండంగి, ముఖ్య అతిథులు బ్రదర్ అనిల్, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు న్యాయ నిర్ణేత ఆనంద్ రాజేంద్రన్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్, మెడల్ బహుకరించడం జరిగినది తెలిపారు.

స్వధార్‌లో టిడబ్ల్యుడిఎస్ వితరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక జెఎంజె స్వధార్ హోమ్‌లోని అనాథలకు తెనాలి వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సొసైటి ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసరాలు పంపిణి చేశారు. సుమారు 55 మంది నిర్వాసితులకు వ్యక్తిగత సంరక్షణ వస్తువులను కొల్లి హర్షవర్ధన్ జ్ఞాపకార్థం అందించినట్లు ఆయన భార్య సునీత తెలిపారు. కార్యక్రమంలో స్వధార్ నిర్వాహకులు సిస్టర్ హృదయ మేరి, సునీత, టిడబ్ల్యుడిఎస్ సభ్యులు పాల్గొన్నారు.

స్వధార్ హోమ్ లో నిర్వాసితులతో మాట్లాడుతున్న డబ్ల్యుడిఎస్ సభ్యులు

విద్యార్థులకు ఆర్థిక చేయూత

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల పరిధిలోని లింగాయపాలెంలోని ఎస్సి కాలనీలోని విద్యార్థులకు పలువురు ఆర్థిక సాయం అందించారు. బిఆర్అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఇంటర్మీడియెట్ విద్యార్థులకు రూ 31వేలు ఆర్థిక సాయం అందజేశారు. యడ్ల కిషోర్,గెత్తం ఎర్రబాబు,గెత్తం బాలయ్య, యడ్లరాజు గెత్తం అబ్రహాం లింకన్, కొయ్యగూర మోహన్ రావు, ఆదాము, పొన్నూరు నాగేశ్వరరావు, మరియబాబు, చిన్నా, సంసోను, జొన్నకూటి జీవన్‌కుమార్, కలపాల ప్రభుదాసు, గెత్తం వెంకటేశ్వరరావు, సంసోను, అనీల్ విద్యార్థులకు సాయం చేశారు. కోటేశ్వరరావు, పోతయ్య, దేవపాల్ శ్యామ్, రాములు ప్రసంగించారు.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యా యులు కొండవీటి రాజయ్య, యడ్లరాజు పాల్గొన్నారు. ఉపాధ్యాయునిగా పేరు తెచ్చుకొని తనువు చాలించిన జేసుపాదంను స్మరించుకున్నారు.

పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ టీం సభ్యులుకు జాతీయ పురస్కారం

జాతీయ పురస్కారం అందుకుంటున్న ఉమాశంకర్

ప్రజాశక్తి - చేబ్రోలు

జాతీయ పురస్కారం అందుకున్న మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ టీం సభ్యులు . నాలుగు రాష్ట్రాల్లో నిస్వార్థంగా సమాజానికి సేవలు అందిస్తున్న సేవకులను గుర్తించి జనసేవా సొసైటీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగిందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134 జయంతి సందర్భంగా విజయవాడ సిద్ధార కాలేజీలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో సభ్యులను ఈ అవార్డులతో సన్మానించారని తెలిపారు. పొన్నూరు పట్టణానికి చెందిన మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమా శంకర్, ట్రెజరీ చిలకపాటి సింహాద్రి ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయ్‌కుమార్‌కి సేవారత్న అవార్డు ఇచ్చారన్నారు. అవార్డు గ్రహీత తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక కులానికో ఒక మతానికి చెందిన వ్యక్తి కాదు భారతదేశపు గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్ అనీ, ఆ మహనీయుని జయంతి వేడుకలలో సేవారత్న అవార్డు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొంత మంది ప్రముఖులు మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసి యేషన్ టీంను అభినందనలు తెలిపారు. ఈ అవార్డు మాకు సహక రిస్తూ అన్నదానం, రక్తదానం చేస్తున్న దాతలకు అంకితం అన్నారు.

ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా పని చేస్తూ రెండు సంవత్సరాలుగా జీతాల విషయంలో సమస్యలను ఎదుర్కొంటున్నామని ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.నాగరాజు, కార్యదర్శి బి సందీప్ కుమార్, కోఆర్డినేటర్ వినోద్‌కుమార్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మంగళగిరి నగర పరిధిలోని ఆటోనగర్‌లోని ఏపీఐఐసీసీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం హెల్త్ వెల్నెస్ సెంటర్ సెల్ నోడల్ ఆఫీసర్ శ్యామల ప్రోగ్రాం ఆఫీసర్ సుబ్రహ్మణ్యంకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా కార్యదర్శి లింగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మమత రాజీవ్, నంద్యాల జిల్లా అధ్యక్షులు శివకష్ణ, సత్యసాయి జిల్లా అధ్యక్షులు కార్తీక్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు గణేష్ కుమార్, మన్యం జిల్లా అధ్యక్షులు జగదీష్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు

చెక్కులు అందజేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను కుంచనపల్లి టీడీపీ నాయకులు మంగళవారం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన మద్దిరాల పార్వతి రూ.48,996 వేలు, కుంచనపల్లి వెంకట రామనరేంద్ర రూ. 26,218 వేల విలువైన చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్‌కు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంచనపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, దాశెట్టి అరుణ, గంధం శ్రీనివాసరావు, నాగార్జున, జనసేన నాయకులు కొవ్వూరి సురేష్, పసుపులేటి అశోక్, తోటకూర ప్రవీణ్, గడ్డం మురళీకృష్ణ అందజేశారు.

చెక్కులను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని టీటీడీ పాలక మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి అన్నారు. మంగళవారం మంగళగిరి పట్టణంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, 13వ వార్డు అధ్యక్షులు షేక్ అమీర్, 9వ వార్డు అధ్యక్షులు వంగర సదాశివరావు, బట్టు చిదానంద శాస్త్రి, జంజనం వెంకట సుబ్బారావు, అనుముల శ్రీను, పందిరి వెంకన్న, షేక్ బాషు, షేక్ ఆరాఫత్, బిట్రా దుర్గారావు, అడిగోపుల రాము పాల్గొన్నారు.

విద్య ద్వారానే సమ సమాజ స్థాపన

ప్రజాశక్తి- తాడేపల్లి

పుట్టిన ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించడం ద్వారానే సమ సమాజ స్థాపన సాధ్యపడుతుందని తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ్ రాజు చెప్పారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఉండవల్లి హరిజనవాడలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం అందరం కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో పి హర్షవర్ధన్, డి జ్యోతి బస్సు, ప్రకాష్, కే సత్య, బి శ్రావణ్, ఎస్ విజయ్ కష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థులు

ఘనంగా నెహ్రూనికేతన్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక గంగానమ్మపేటలోని నెహ్రూనికేతన్ ఇంగ్లీష్ మీడియం అప్పర్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ దాసరి పర్యవేక్షణలో విద్యార్థుల కాన్వొకేషన్, లఘు నాటికలు, నృత్యాలు, పాఠ్యాంశాలపై విద్యార్థులు తయారుచేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మురళీకాంత్ దాసరి మాట్లాడుతూ వచ్చే ఏడాది నుంచి ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు టెక్స్ట్‌బుక్ తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, అగ్మెంటెడ్ రియాలిటీ వంటి అత్యాధునిక బోధనా పద్ధతులను అనుసరించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ వర్సిటీ సందర్శించిన గానన్ యూనివర్సిటీ ప్రతినిధి

ప్రజాశక్తి-గుంటూరు

డాక్టర్ అగర్వాల్ మహేష్‌ను సత్కరిస్తున్న లావు రత్తయ్య

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీని యూఎస్ఏలోని గానన్ యూనివర్సిటీ ప్రతినిధి ప్రొఫెసర్ డాక్టర్ సీ.అగర్వాల్‌మహేష్ మంగళవారం సందర్శించారు. వర్సిటీ లోని మెకానికల్ ఇంజినీరింగ్, ఐక్యూఏసీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన డాక్టర్ సీ.అగర్వాల్ మహేష్‌తో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వీసీ ప్రొపెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ విజ్ఞాన్స్ వర్సిటీ, గానన్ యూనివర్సిటీ మధ్య మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో విద్యా, పరిశోధనా రంగాల్లో సహకారాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో మూడు ముఖ్యమైన కార్యక్రమాలను ప్రారంభించామన్నారు. అందులో ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్, 'కోలాబొరేటివ్ హరైజన్స్-జాయింట్ రీసెర్చ్ ఇనిషియేటివ్స్', ట్వినింగ్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు ఉన్నాయన్నారు. వీటి ద్వారా రెండు యూనివర్సిటీల అధ్యాపకులు పరస్పర విజిట్లు చేయడం ద్వారా నూతన బోధనా పద్ధతులు, పరిశోధనా పరిజ్ఞానాన్ని పంచుకుంటున్నారు. విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో అధ్యయన, పరిశోధన అవకాశాలు అందనున్నాయని, ట్విన్నింగ్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు మొదటి రెండేళ్లు విజ్ఞాన్ యూనివర్సిటీలో, తర్వాత రెండేళ్లు గానన్‌లో చదివి, అంతర్జాతీయ గుర్తింపు కలిగిన డిగ్రీ పొందే అవకాశం కలుగుతోందన్నారు.కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డాక్టర్ రమణ ఎస్ఎస్‌వి, డాక్టర్ సేవాకుమార్ తదితరులు

అవయవ దానంపై మరింత అవగాహన అవసరం

జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి

ప్రజాశక్తి-గుంటూరు

భూదానం, గోదానం, అన్నదానం కంటే కళ్ళు, అవయవ, దేహదానం ద్వారా మనిషి పది కాలాలపాటు చిరంజీవిగా బ్రతకవచ్చని రాష్ట్ర అవయవదాతల సంఘం వ్యవస్థాపకులు, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ ఎస్.ఎస్.వి పేర్కొన్నారు. ప్రజాలోచన వేదిక ఆధ్వర్యంలో నేత్ర, అవయవ దేహ దానం ప్రాధాన్యతపై కీర్తిశేషులు వల్లూరి రాజారత్నం, కోటేశ్వరరావు జ్ఞాపకార్థం కుమారుడు వల్లూరు సదాశివరావు ప్రచురించిన నాలుగు పేజీల కరపత్రాన్ని స్థానిక బ్రాడీపేట సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. డాక్టర్ రమణ ఎస్ఎస్‌వి మాట్లాడుతూ బ్రెయిన్‌డెడ్ అయిన మనిషి అవయవాల విలువ మూడు కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని, మూఢవిశ్వాసాల వల్ల మనిషి మరణానంతరం కాల్చడం ద్వారా బూడిదగా మార్చటం, పూడ్చటం ద్వారా మట్టిలో కలిపేయటం ఆధునిక సమాజంలో అంత తెలివైన పని కాదన్నారు. ఆసుపత్రుల్లో అవయవాలు అవసరమైన వారు ఎదురు చూస్తుంటారని, దేశంలో ఐదు లక్షల మంది కిడ్నీ బాధితులు ఉంటే 50వేలే లభించే అవకాశం ఉండటం బాధాకరం అన్నారు. మెడికల్ కళాశాలలో వైద్య విద్య అభ్యసించే విద్యార్థి బొమ్మల ద్వారా నేర్చుకునే విద్య కంటే నేరుగా మనిషి శరీర అవయవాల నిర్మాణం పనితీరు గురించి తెలుసుకోవడం ద్వారా మెరుగైన వైద్యులు సమాజానికి లభించే అవకాశం ఉంటుందన్నారు. డాక్టర్ టి.సేవాకుమార్ మాట్లాడుతూ నేత్ర, అవయవ, దేహదానంపై ప్రజల్లో ఇప్పుడిప్పుడే చైతన్యం పెరుగుతున్నదని, ప్రభుత్వాలు తగినంతగా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమానికి ప్రజాలోచన వేదిక వ్యవస్థాపకులు మేడూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించగా, జెవివి నాయకులు వెంకట్రావు, విశ్రాంత మలేరియా అధికారి రవీంద్రబాబు, రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని తట్టి లేపేది కవిత్వం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా రచయితల సంఘం, ప్రతినెలా నిర్వహిస్తున్న కవిత్వంతో కాసేపు కార్యక్రమాన్ని మంగళవారం సంఘం ఉపాధ్యక్షులు షేక్ కాశింబి నివాసంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంగీత సాహిత్య ప్రముఖులు భూసురపల్లి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ కవిత్వం అర్థాన్ని, విశిష్టతను విశ్లేషించారు. గుంటూరు జిల్లా రచయితల సంఘం వారు ఈ కార్యక్రమాన్ని ప్రతినెలా ఒక సభ్యుని ఇంట్లో నిర్వహించటం బాగుందని, ఇటువంటి వినూత్న ప్రయోగాలు కొనసాగించాలని సూచించారు. అనంతరం పాల్గొన్న కవులందరూ తమ స్వీయ కవితతో పాటు తమకు నచ్చిన సమకాలీన కవుల కవితను చదివి వినిపించారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం సుభాని, కవులు తాటికోల పద్మావతి, చుండూరు శేషమాంబ, పింగళి భాగ్యలక్ష్మి, నానా, వశిష్ట సోమేపల్లి, పి.బలరాం, మెట్టు శ్రీనివాసరెడ్డి, సి.సురేష్, గిరి భూషణరావు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కవులు

మద్దతు ధర కోసం నేడు మిర్చియార్డు వద్ద ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

మిర్చిపంటకు మద్దతు ధరకోసం గుంటూరు మిర్చియార్డు వద్ద మంగళవారం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.అజయ్‌కుమార్ కోరారు. ఈమేరకు వట్టిచెరుకూరు మండలంలోని గారపాడు, చింతపల్లిపాడు, లేమల్లెపాడు, అనంతవరప్పాడు, వట్టిచెరుకూరు గ్రామాల్లో రైతు సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ మిర్చి సాగుకోసం రైతులకు ఎకరాకు రూ.2.25 లక్షల నుండి రూ.3.25 లక్షలు ఖర్చవుతుంటే, దిగుబడి సగటున 20 క్వింటాళ్లు ఉంటుందని, ప్రస్తుత ధరల ప్రకారం క్వింటాల్‌కు రూ.10 వేలకు అమ్మితే రైతులకు రూ.2 లక్షలే వస్తుందన్నారు. పెట్టుబడి ఖర్చులు కూడా రాక రైతులు నష్టపోతున్నారని అన్నారు. కౌలురైతులు అదనంగా రూ.20 వేలు కౌలు ఖర్చులు కూడా నష్టపోతున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో రైతు సంఘాల ఆందోళన వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటాల్‌కు రూ.11781 కొంటామని ప్రకటించినా విధివిధానాలు ఇప్పటికీ స్పష్టంగా లేవన్నారు. పంట అమ్మిన రైతులకు డబ్బు ఇంకా అందలేదని చెప్పారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వ్యాపారులకు లాభాలు సంపాదించిపెట్టి, ప్రైవేటు వడ్డీ వ్యాపారులకు వడ్డీల వడ్డీలు చెల్లించే రైతులు మాత్రం అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితికి వెళ్తున్నారని, అయినా ప్రభుత్వాలు పట్టించుకోకుండా రైతులను పొంతనలేని కారణాలతో మార్కెట్ శక్తుల దోపిడీకి అప్పజెబుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, మద్దతు ధరను రూ.20 వేలు ప్రకటించడంతోపాటు రైతులు అమ్ముకున్న పంటకు సంబంధించి క్వింటాళ్‌కు రూ.5 వేలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిర్చి రైతులందర్నీ ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.11751కు కంటే తక్కువగా అమ్ముకున్న రైతుల పేర్లు రైతుసేవా కేంద్రాల్లో ప్రకటించాలని కోరారు. ధరల స్థిరీకరణ నిధికి రూ.3 వేల కోట్లు కేటాయించాలన్నారు. ధర్నాలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎన్.రామచంద్రయ్య, రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న నాయకులు కంచుమాటి అజయ్ కుమార్ తదితరులు

అంబేద్కర్ ఆలోచనలు స్ఫూర్తిదాయకం : కెవిపిఎస్

ప్రజాశక్తి - తుళ్లూరు

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆలోచనలు స్ఫూర్తిదాయకమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం అనంతవరంలో సోమవారం రాత్రి జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో మాల్యాద్రి మాట్లాడుతూ మన దేశాన్ని మార్గనిర్దేశం చేసిన మహానాయకుడు, సమానత్వం కోసం అహర్నిశలు శ్రమించిన అంబేద్కర్‌ను గౌరవించడం మాత్రమే కాకుండా, ఆయన కలలు కన్న కులరహిత సమాజాన్ని నిర్మించాలనే బాధ్యతను మనమంతా గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ సమాజంలో దళితులు, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడారని కొనియాడారు. విద్య, ఉపాధిలో రిజర్వేషన్లు తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, దళితులపై అణచివేత, హత్యలు, గోపురాల ప్రవేశ నిరాకరణ, భీతి గొల్పే అఘాయిత్యాలు నిరాటంకంగా జరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల పరిస్థితి మరింత దారుణంగా ఉందని, హత్యలు, అత్యాచారాలు, అవమానాలు నానాటికీ పెరుగుతూనే ఉన్నాయని అన్నారు. రాజధాని అమరావతి లోని అంబేద్కర్ స్మృతి వనంను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. దళితుల హక్కులను కాపాడే చట్టాలను నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని, పేదలకు, అణగారిన వర్గాల ప్రయోజనాలను పక్కన పెట్టి కార్పొరేట్లకు మేలు చేసే విధానాలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని మాల్యాద్రి అన్నారు. రాజధాని అమరావతిలో దళితులు తీవ్రంగా నష్టపోయారని, భూసమీకరణలో దళితులకు న్యాయం జరగలేదని, సమాన ప్యాకేజీ ఇవ్వకుండా అన్యాయం చేశారని అన్నారు. అమరావతి నిర్మాణంలో స్థానికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అంబేద్కర్ చెప్పిన నిజమైన స్వాతంత్ర్యం, సమానత్వాన్ని సాధించాలంటే అందరూ కలిసికట్టుగా పోరాడాలన్నారు. విద్య, ఉద్యమంలో, న్యాయ పోరాటంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక బాల బాలికలు అంబేద్కర్ గీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు. మాజీ సర్పంచ్ మేకల రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి పి అశోక్, సామాజిక కార్యకర్త డాక్టర్ కృష్ణ, కెవిపిఎస్ రాజధాని డివిజన్ కార్యదర్శి జె నవీన్ ప్రకాష్, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, స్థానిక కమిటీ నాయకులు, థామస్, ఆరేపల్లి జోజి, మరియన్న, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతవరంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు మాల్యాద్రి తదితరులు

పద్మ అవార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అందించే అత్యున్నత పద్మ పురస్కారాలు 2026 (పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ) కు అంతర్జాతీయ క్రీడలలో అత్యున్నత ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన క్రీడాకారుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. దరఖాస్తు వివరాలను www.padmaawards.gov.in వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చున్నారు. ఈ వెబ్‌సైట్‌లో క్రీడాకారులు వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకొని, ఆ పత్రాలను వర్డ్, పిడిఎఫ్ ఫార్మెట్‌లో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ మెయిల్ sports inap@gmail.com, incentives.schemes@gmail.com మెయిల్ అడ్రస్‌కు మే 26వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా పంపంచాలని కోరారు. సకాలంలో దరఖాస్తుల జాబితాను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయటం జరుగుతుందన్నారు.

పలువురు కళాకారులకు కందుకూరి విశిష్ట పురస్కారం

నేడు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అందజేత

ప్రజాశక్తి- తాడేపల్లి


గాదె నాగభూషణం

ప్రముఖ సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు 177వ జయంతిని పురస్కరించుకుని రంగస్థల కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కందు కూరి విశిష్ట పురస్కారాలను అందచేయ నున్నది. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ ప్రతిష్టాత్మక కందుకూరి విశిష్ట పురస్కారానికి గుంటూరు జిల్లా నుండి ఉండవల్లి గ్రామానికి చెందిన ప్రముఖ రంగస్థల, టి.వి, సినీ నటుడు, రచయిత, దర్శకుడు గాదె నాగభూషణం ఎంపిక య్యారు. ఏప్రిల్ 16 సాయంత్రం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే బహుమతీ ప్రధానోత్సవ కార్యక్రమంలో గాదె నాగ భూషణం ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకో నున్నారు. విశిష్ట పురస్కారానికి ఎంపికైన గాదె నాభూష ణంకు కళారంగ ప్రముఖులు, ఉండవల్లి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

రంగస్థల కళారంగంలో విశేష ప్రతిభ కనబరిచిన నటులకు రాష్ట్ర ప్రభుత్వం కందుకూరి పురస్కారాలు ప్రకటించింది. కందుకూరి జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 2025 రాష్ట్ర స్థాయి కందుకూరి ప్రతి ష్టాత్మక రంగస్థలం పురస్కారంతో పాటు జిల్లా స్థాయి కందుకూరి విశిష్ట పురస్కారాలు ప్రకటిం చినట్లు సినీ దర్శకులు కనపర్తి రత్నాకర్ మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటక రంగ ప్రముఖులతో ఎంపిక కమిటీని నియ మించినట్లు, కమిటీలో ప్రముఖ సినీ మాటల రచయిత డాక్టర్ బుర్రా సాయి మాధవ్ చైర్మన్ ా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. శిశిరం సినిమాలో నటిస్తున్న తెనాలి సహజ కవి అయినాల మల్లేశ్వరరావు మాస్టారు, లుక్కా సోమేశ్ లకు ఈ అవార్డు దక్కడంపై సినిమా దర్శకులు రత్నాకర్ హర్షం వ్యక్తంచేశారు. నేడు సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతులమీదుగా విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

అయినాల మల్లేశ్వరరావు

లుక్కా సోమేశ్